విజ్ఞానవల్లికా గ్రంథమాల ౧౫.

ధర్మవర చరిత్రము

రెండు భాగములు

ఇయ్యది

శ్రీ రి పి - అంజనేయులచే

రచితమును ప్రకటితమును.

"యే నామ కేచిదిహ నః ప్రథయంత్యవజ్ఞాం
జానంతు తే కిమపి తాన్ప్రతి నైష యత్నః
ఉత్పత్స్యతే౽స్తి మమ కో౽పి సమానధర్మా
కాలో హ్యయం నిరవధి ర్విపులా చ పృథ్వీ" (భవభూతి)

మొదటి ప్రతి 1000.

చెన్నపురి
ఆంధ్రపత్త్రికాముద్రాక్షరశాలయందు
ముద్రితము.

౧౯౧౯

వెల ౦—౮—౦.

Preface.

(M. R,Ry Diwan Bahadur T. Rama Row Garu, B.A., Retired Deputy Collector Dharmavaram writes as follows.)

The author of this little work Mr, Seeripi Anjaneyulu a native of Dharmavaram and a good Telugu scholar has written it in a most flowing and easy style. He has taken great pains to make his work interesting and instructive, collecting and marshalling the facts from the prehistoric period and dwelling upon the subject with great zeal and earnestness of purpose. This would make an appropriate text book for the School Children of Dharmavaram in particular and for those in the District in general.

If such history were prepared for each village it would help the compilation of the history of the district in a complete form and would contribute to a most useful knowledge of the District.

DHARMAVARAM. T. RAMA ROW,

సహాయత.

గ్రామచరిత్రమును గౌరవించి యారాధించుట, సత్పురుషులకును, దేశాభిమానులకును బూజ్యధర్మమే కదా? మానవ నివాసమున కయోగ్యమయిన దండకారణ్యమునందలి యీ యప్రశస్తభాగమునందు, గ్రామప్రతిష్ఠయుఁ దటాకప్రతిష్ఠయుఁ గావించి సార్థకజన్ముఁడయిన, శ్రీ క్రియాశక్తియొడయరుస్వామివారి కీర్తికాంత యనఁదగు, ధర్మవరగ్రామచరిత్రమును బ్రకటించి, యందుమూలమున శ్రీ స్వామివారి కీర్తి నాంధ్రలోకమునఁ జాటుట పరమధర్మ మగునని భావించి, యథోచితవృత్తి నిందులకు ద్రవ్యసాహాయ్య మొనరించిన మహాశయుల నామములఁ, గృతజ్ఞతాపూర్వకముగ నిందు సూచించుట సంభావ్యము.

౧. కోటీ చిట్టప్పగారు, హానరరీ మేజస్ట్రీటు.
౨. మోకా మల్లప్పగారు, తాలూకాబోర్డుమెంబరు.
౩. అంబటి వేంకటరంగయ్యగారి కుమారుఁడు పద్మనాభయ్యగారు.
౪. జగ్గా లక్ష్మన్నగారు, మండీవ్యాపారము.
౫. నామా రామన్నగారి నరసింహప్పగారు, ధర్మనిధిసంఘాధ్యక్షుఁ[డు
౬. దుగ్గు రామప్పగారు, హానరరీ మేజస్ట్రీటు.
౭. పాగాల బాలప్పగారు, యూనియన్ ఛేర్మన్.
౮. ఎమ్. హనుమంతప్ప నాయఁడుగారు.
౯. గోరకాటి చన్నారెడ్డిగారు, కంట్రాక్టరు.
౧౦. మాడుగుల నారాయణప్పగారు, కంట్రాక్టరు.
౧౧. చిందులూరు నాగప్పగారు, సాహుకార్.
౧౨. పల్లెము రామన్నగారి తిమ్మప్పగారు.

౧౩. కలవల వేంకటనారప్పగారు, జవళీవ్యాపారము.

౧౪. పెణుజూరి వేంకటరమణప్పగారు.

౧౫. బండ్లపల్లి రంగప్పగారు.

౧౬. తల్లము సుబ్బరాయప్పగారు, లక్ష్మయ్యగారు.

౧౭. పెణుజూరి నారణప్ప కుమారుఁడు వేంకటనారప్పగారు.

౧౮. నాగమల్లి రంగప్పగారు.

శ్రీ క్రియాశక్తి యొడయరు వారి జ్ఞాపకార్థమయి, మేము ధర్మవరము నందలి పేటలో (మా కుటీరమున) స్థాపించి యుంచెడి గ్రంథ భాండాగారమునకు, రూ 92-0-0 లు సామాన్య ధర్మనిధినుండి యిచ్చునట్లు తీర్మానించి యింకను హెచ్చుగనే యనఁగా <u>రూ 100-0-0</u> లనొసంగి, మాయెడఁ దమకుఁ గల విశేషాదర భావము వ్యక్తపఱచిన, బ్రహ్మశ్రీ పొట్టి శంకర రావుగారికిఁ గూడ, నిందు మూలమున మా కృతజ్ఞతను దెల్పుట సందర్భముగ నుండునని భావించు చున్నాము.

విన్నపము.

గ్రామ చరిత్ర యావశ్యకతను గూర్చి శ్రీయుత మ-వేంకటరంగయ్య ఎమ్-ఎ; గా రిట్లు నుడువుచున్నారు.

“ప్రతిగ్రామములోని వారును, వారిగ్రామముల యొక్క చరిత్ర నెఱిఁగియుండవలయును. స్వకులగోత్రములు తెలియని మనుష్యుఁ డెట్లు గౌరవార్హుఁడో అట్లే స్వగ్రామచరిత్రను తెలియని గ్రామస్థులు కూడ గౌరవపాత్రులు కా రని చెప్పవచ్చును. రాజులు మహాపురుషులు యుద్ధములు మొదలగువానిని గుఱించి తెలుపు దేశచరిత్రమును ఎఱిఁగి యుండుట మంచిది గాని, గ్రామచరిత్రలో వ్రాయుటకుఁ గాని తెలిసికొనుటకు గాని యేమి యున్నదని అనేకులకు సందేహము కలుగవచ్చును. ఈసందేహమున కవకాశమే లేదు. మహాపురుషుల చరిత్రలను మహాయుద్ధములను వర్ణించుట మాత్రము చేతనే గ్రంథము దేశచరిత్ర అనిపించుకొనదు. సామాన్య ప్రజల యొక్క సుఖదుఃఖములను, వారిలో అప్పుడప్పుడు కలుగుచుండిన మార్పులను, వారి స్థితిగతులను దెల్పు గ్రంథమే దేశచరిత్ర అని అనిపించుకొనును. ఇదియే దేశచరిత్రయొక్క నిజమైన స్వభావము. ఇట్టి చరిత్ర ప్రతిగ్రామమునకును కలదు. పూర్వులు వారికాలమందు జరిగిన విషయములను గుఱించి చరిత్రగ్రంథముల వ్రాయని కారణముచే మన కెంతయో కష్టనష్టముల కలిగించినవా రని మనము వారిని నిందించుచు ఇట్టి నష్టమున కెంతయో విచారించుచున్నాము కదా? అట్లే మనము మన పూర్వులవలె నుండినయెడల మన యనంతరము వచ్చువారు మనల నిందించుట కవకాశమున్నది. రెండువేల సంవత్సరములకు పూర్వము మన మెట్టిస్థితియందుంటిమో మనము చెప్పలేక పోవుట సరికదా, వంద సంవత్సరములకు పూర్వము మనగ్రామ మెట్లుండె

నది, మనము చెప్పలేనట్టి స్థితికి వచ్చుచున్నాము. ప్రతిగ్రామమందున్న పాండిత్యము చేతనో అధికారముచేతనో ఘనత వహించినవృద్ధు లనేకు లుందురు అట్టి ముసలివాండ్రు వారి స్వచరిత్రములోని అంశముల నన్నింటిని వ్రాయఁగల్గినయెడల దానినిబట్టి గ్రామచరిత్ర యెంతవఱకో మనకు బోధపడఁగలదు. గ్రంథాలయాధికారులు ఇట్టి పనులను గూడ చేయవచ్చును.''

గ్రామచరిత్రమును వ్రాయుటవలనఁ గాని చదువుటవలనఁ గాని ప్రయోజన మేమని తలంచువారి సంశయములను మీఁదియంశములు తొలఁగింపఁగలవు. ధర్మవర గ్రామ చరిత్రమును వ్రాయుటలో నావిధిని నేను చక్కఁగా నెఱవేఱిచి యుండని యెడలను—చరిత్రయం దింకను జేర్పఁదగిన యెట్టి ముఖ్యాంశముల నయినఁ బ్రమాదవశమున వదలి యుండిన యెడలను—తెలివిపరు లట్టివానిని దెల్పి సవరింపఁజేయుటకయి నా కవకాశము నొసంగ వేఁడెదను. ఈచిన్న పుస్తకమునకుఁ బీఠిక వ్రాసి నన్నింకను బ్రోత్సాహపఱచిన శ్రీ దివాను బహదూరు తుంపర్తి రామరావు గారికిని, ఇతర విధముల నిందులకుఁ దోడు సూపిన నామిత్రమండలికిని, గ్రంథమున కలంకారప్రాయము లగు ౮-౧౨-౧౩వ, చిత్రపటములను మూఁడింటిని తమ సంవత్సరాది సంచికల నుండి యిచ్చి, తగిన ముద్రణ సౌకర్యముల నొడఁగూర్చి, సముచిత కాలములోఁ బ్రతుల నొసంగిన శ్రీమదాంధ్రపత్త్రికాముద్రాపకు లగు మ॥ రా॥ రా॥ శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతుల గారికిని, నా నిండు కృతజ్ఞతను దెల్పుచున్నాఁడను.

ధర్మవరము.

28-10-1919.

గ్రంథకర్త

క్రియాశక్తి యొడయరు పుస్తకభాండాగారము.

విషయసూచిక.

పూర్వభాగము.

ఉత్తరభాగము.

విన్నపము.

గ్రామ చరిత్ర యావశ్యకతను గూర్చి శ్రీయుత ము- వేంకటరంగయ్య ఎమ్-ఎ; గారిట్లు నుడువుచున్నారు.

"ప్రతిగ్రామములోని వారును, వారిగ్రామముల యొక్క చరిత్ర నెఱిఁగియుండవలయును. స్వకులగోత్రములు తెలియని మనుష్యుఁడెట్లు గౌరవార్హుఁడో అట్లే స్వగ్రామచరిత్రను తెలియని గ్రామస్థులు కూడ గౌరవపాత్రులు కారని చెప్పవచ్చును. రాజులు మహాపురుషులు యుద్ధములు మొదలగువానిని గుఱించి తెలుపు దేశచరిత్రమును ఎఱిఁగి యుండుట మంచిది గాని, గ్రామచరిత్రలో వ్రాయుటకుఁ గాని తెలిసికొనుటకు గాని యేమి యున్నదని అనేకులకు సందేహము కలుగవచ్చును. ఈసందేహమున కవకాశము లేదు. మహాపురుషుల చరిత్రలను మహాయుద్ధములను వర్ణించుట మాత్రము చేతనే గ్రంథము దేశచరిత్ర అనిపించుకొనదు. సామాన్య ప్రజల యొక్క సుఖదుఃఖములను, వారిలో అప్పుడప్పుడు కలుగుచుండిన మార్పులను, వారి స్థితిగతులను చెప్పు గ్రంథమే దేశచరిత్ర అని అనిపించుకొనును. ఇదియే దేశచరిత్రయొక్క నిజమైన స్వభావము. ఇట్టి చరిత్ర ప్రతిగ్రామమునకును కలదు. పూర్వులు వారికాలమందు జరిగిన విషయములను గుఱించి చరిత్రగ్రంథముల వ్రాయని కారణముచే మనకెంతయో కష్టనష్టముల కలిగించినవారని మనము వారిని నిందించుచు ఇట్టి నష్టమునకెంతయో విచారించుచున్నాము కదా? అట్లే మనము మన పూర్వులవలె నుండినయెడల మన యనంతరము వచ్చువారు మనల నిందించుట కవకాశమున్నది. రెండువేల సంవత్సరములకు పూర్వము మన మెట్టిస్థితియందుంటిమో మనము చెప్పలేకపోవుట యటికదా, వంద సంవత్సరములకు పూర్వము మనగ్రామ మెట్లుండి

౧౩. కలవల వేంకటనారప్పగారు, జవళీవ్యాపారము.

౧౪. పెణుజూరి వేంకటరమణప్పగారు.

౧౫. బండ్లపల్లి రంగప్పగారు.

౧౬. తల్లము సుబ్బరాయప్పగారు, లక్ష్మయ్యగారు.

౧౭. పెణుజూరి నారణప్ప కుమారుఁడు వేంకటనారప్పగారు.

౧౮. నాగమల్లి రంగప్పగారు.

శ్రీ క్రియాశక్తి యొడయరు వారి జ్ఞాపకార్థమయి, మేము ధర్మవరము నందలి పేటలో (మా కుటీరమున) స్థాపించి యుండెడి గ్రంథభాండాగారమునకు, రూ 92-0-0 లు సామాన్య ధర్మనిధినుండి యిచ్చునట్లు తీర్మానించి యింకను హెచ్చుగనే యనఁగా రూ 100-0-0 ల నొసంగి, మాయెడఁ దమకుఁ గల విశేషాదర భావమును వ్యక్తపఱచిన, బ్రహ్మశ్రీ పాట్టి శంకరరావుగారికిఁ గూడ, నిందు మూలమున మా కృతజ్ఞతను దెల్పుట సందర్భముగ నుండునని భావించుచున్నారము.

విన్నపము.

గ్రామ చరిత్ర యావశ్యకతను గూర్చి శ్రీయుత మా-వేంకటరంగయ్య ఎమ్-ఎ; గా రిట్లు నుడువుచున్నారు.

"ప్రతిగ్రామములోని వారును, వారిగ్రామముల యొక్క చరిత్ర నెఱిఁగియుండవలయును. స్వకులగోత్రములు తెలియని మనుష్యుఁ డెట్లు గౌరవార్హుఁడో అట్లే స్వగ్రామచరిత్రను తెలియని గ్రామస్థులు కూడ గౌరవపాత్రులు కారని చెప్పవచ్చును. రాజులు మహాపురుషులు యుద్ధములు మొదలగువానిని గుఱించి తెలుపు దేశచరిత్రమును ఎఱిఁగి యుండుట మంచిది గాని, గ్రామచరిత్రలు వ్రాయుటకుఁ గాని తెలిసికొనుటకు గాని యేమి యున్నదని అనేకులకు సందేహము కలుగవచ్చును. ఈసందేహమున కవకాశమే లేదు. మహాపురుషుల చరిత్రలను మహాయుద్ధములను వర్ణించుట మాత్రము చేతనే గ్రంథము దేశచరిత్ర అనిపించుకొనదు. సామాన్య ప్రజల యొక్క సుఖదుఃఖములను, వారిలో అప్పుడప్పుడు కలుగుచుండిన మార్పులను, వారి స్థితిగతులను దెల్పు గ్రంథమే దేశచరిత్ర అని అనిపించుకొనును. ఇదియే దేశచరిత్రయొక్క నిజమైన స్వభావము. ఇట్టి చరిత్ర ప్రతిగ్రామమునకును కలదు. పూర్వులు వారికాలమందు జరిగిన విషయములను గుఱించి చరిత్రగ్రంథముల వ్రాయని కారణముచే మనకెంతయో కష్టనష్టముల కలిగించినవా రని మనము వారిని నిందించుచు ఇట్టి నష్టమున కెంతయో విచారించుచున్నాము కదా? అట్లే మనము మన పూర్వులవలె నుండినయెడల మన యనంతరము వచ్చువారు మనల నిందించుట కవకాశమున్నది. రెండువేల సంవత్సరములకు పూర్వము మన మెట్టిస్థితియందుంటిమో మనము చెప్పలేక పోవుట సరికదా, వంద సంవత్సరములకు పూర్వము మనగ్రామ మెట్లుండి

నది, మనము చెప్పలేనట్టి స్థితికి వచ్చుచున్నాము. ప్రతిగ్రామమందును పాండిత్యము చేతనో అధికారముచేతనో ఘనత వహించినవృద్ధు లనేకు లుందురు అట్టి ముసలివాండ్రు వారి స్వచరిత్రములోని అంశముల నన్నింటిని వ్రాయంగల్గినయెడల దానినిబట్టి గ్రామచరిత్ర యెంతవఱకో మనకు బోధపడంగలదు. గ్రంధాలయాధికారులు ఇట్టి పనులను గూడ చేయవచ్చును.''

గ్రామచరిత్రమును వ్రాయుటవలనం గాని చదువుట వలనం గాని ప్రయోజన మేమని తలంచువారి సంశయములను మీందియంశములు తొలంగింపం గలవు. ధర్మవర గ్రామ చరిత్రమును వ్రాయుటలో నావిధిని నేను చక్కంగా నెఱ వేఱిచి యుండని యెడలను—చరిత్రయం దింకను జేర్పందగిన యెట్టి ముఖ్యాంశముల నయినం బ్రమాదవశమున వదలి యుండిన యెడలను—తెలివిపరు లట్టివానిని దెల్పి సవరింపం జేయుటకయి నా కవకాశము నొసంగ వేండెదను. ఈచిన్న పుస్తకమునకుం బీఠిక వ్రాసి నన్నింకను బ్రోత్సాహపఱిచిన శ్రీ దివాను బహదూరు తుంపర్తి రామరావు గారికిని, ఇతర విధముల నిందులకుం దోడు చూపిన నామిత్రమండలికిని, గ్రంథమున కలంకారప్రాయము లగు ౮-౧౨-౧౩వ, చిత్రపటములను మూండింటిని తమ సంవత్సరాది సంచికల నుండి యిచ్చి, తగిన ముద్రణ సౌకర్యముల నొడంగూర్చి, సముచిత కాలములోం బ్రతుల నొసంగిన శ్రీమదాంధ్రపత్రికాముద్రాపకులగు మ॥ రా॥ రా॥ శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతుల వారికిని, నా నిండు కృతజ్ఞతను దెల్పుచున్నాండను.

ధర్మవరము.   గ్రంథకర్త

23-10-1919.   క్రియాశక్తి యొడయరు పుస్తకభాండాగారము,

వి ష య సూ చి క.

పూర్వభాగము.

ఉత్తరభాగము.

ధర్మవరగ్రామచరిత్రము.

(పూర్వభాగము.)

మొదటియధ్యాయము

నిర్మాణము.

౧ ఒకానొక గాథ.

ఒకప్పుడు పసపులేటి నాయఁడను పేరుగల రాచవాఁడు తన పరివారముతో, మైసూరి సీమనుండి యుత్తరదిశగాఁ బయనము సేయుచుండెను. అతఁడు త్రోవ నడుమ పెన్న మాగాణిలోఁ జిక్కఁగాఁ బెరిఁగిన చెట్లయందు, ఒక గుట్టమాటున బసచేసెను. కారణాంతరములవలన నాపురుషుఁ డచ్చటనే మఱికొన్ని దినములుండఁ దలంచుకొనెను. అందలి వృక్షవాటికకుఁ దూర్పున నుత్తరపు దెసను బ్రవహించెడు చిత్రావతి, అనుదిన ముదయసాయంత్రములయం దానాయఁడు జలకమాడుట కేర్పడిన గంగ. ఆపురుషుఁ డొకనాఁటి వేకువను నదిలో స్నానము సేయుచుండ, ప్రవాహ మెక్కుడయినది. అతఁడు గట్టునకు వచ్చి, గుడ్డలఁ దొడిగికొని నీటిలోని వింతలఁ జూచుచు, మెల్లమెల్లఁగా నేటియోరను నడువఁ జొచ్చెను. వెల్లువయు రాను రాను హెచ్చుచుఁ గనుపట్టెను.

'నది కడ్డముగా నిచ్చట గట్టుపోసి యీనీటిని నిలువయుంచుట మంచిది కదా' యని యా పురుషుఁడు తలంచెను. అట్టితరుణమున నాజానుబా

హుఁడును, కావి వస్త్రధారియు నగు సన్న్యాసి యొక్కఁ డాతని కెదురు పడెను. నాయఁ డాసన్న్యాసికి నమస్కరించి, తనసంకల్పమును మనవిచేసి, యోగిపుంగవుని యోచన వినఁగోరెను. 'నీ తలఁచినతలంపు మంచిది. అందుల కిది యోగ్యస్థలము. శ్రీమంతుఁడా! శీఘ్రముగ సంకల్పసిద్ధిఁ బొందెదవు గాక' యని యా రాజపురుషుని దీవించి, కొంత కాలమునకుఁ దిరిగి వచ్చెద నని చెప్పి, సన్న్యాసి వెడలి పోయెను.


వెల్లువ పూర్తిగా నిలిచిపోయెను. పసపులేటి నాయఁడు వెంటనే సమీపగ్రామమునందలి కరణమును బిలువ నంపెను. అతనితోఁ దనయుద్దేశ మంతయును జెప్పి, పనికిఁ బూనుకొను నెడఁ గావలసిన ద్రవ్యముసహాయము చేసెదనని యానతిచ్చెను. కరణమును మహాసంతోషముతో నందులకు సమ్మతించెను. తోడనే యతఁడు పట్టుదల గల కూలివాండ్ర నేర్పఱచి పని మొదలు పెట్టెను. ఈమహాకార్యమున నెక్కుడుగఁ దోడుపడిన వారు తొండమాలలు *హరికారులు నేమర్సువాండ్రు నను ముత్తెగల జనులు. ఈవంశస్థులిప్పటికిని ధర్మవరమున నున్నారు.

మొదటఁ దలంచినట్లు గాక, పని క్రమక్రమముగాఁ బెరిఁగిపోవుట చేత, ద్రవ్య మెక్కుడుగఁ గావలసి వచ్చెను. రాజునొద్ద నుండిన పైకమంతయు వెచ్చపడి పోయెను; కట్ట ముప్పాతిక భాగ మయినను ముగియలేదు. నాయఁ డావిచారముననే గతించెను. పిమ్మటఁ దొల్లిఁటి హితోపదేశకుఁడగు సన్న్యాసి మరలి వచ్చి, తన యుత్తమక్రియాశక్తివలనఁ బని పూర్తిచేసెను. ఆమహాపురుషుఁడే శ్రీక్రియాశక్తి యొడయరు.

ఇది చారిత్రాత్మికము గాక చాటువుగ వినవచ్చెడు తటాకనిర్మాణ విషయమయిన యొకానొక గాథ. ఎంతవఱకు నియ్యది సత్యమో క్రిందిశాసనాంశములఁ బట్టి చదువరు లూహింపనేర్తురు. తటాకప్రతిష్ఠను గూర్చియు

*హరికారులు—వీరిప్పుడు అరకాల వాండ్రని పిలుపఁబడు బలిజలు.

గ్రామనిర్మాణమును గుఱించియు, ఒకటి రెండు తామ్రశాసనములు మఱియొక రీతిని నుడువుచున్నవి. ఏది యెట్లున్నను, ఈమహాప్రతిష్ఠలకుఁ గారకుఁడు శ్రీక్రియాశక్తియొడయరు స్వామియే యనియు, రాజుల తోడ్పాటు



౧. పటము.
శ్రీక్రియాశక్తి యొడయరు [illegible]

లేక యీమహోత్కృష్టకార్యములు జరిగియుండనేరవనియు, నిరూపించుటకు శాసనములే ప్రబలాధారము లయి యున్నవి.

౨ శాసనాంశములు.

శా॥ శ. ౧౦౭౫ మొదలుకొని ౧౪౭౧ వఱకు.

ఈ గ్రామమును—ఇందలి చెఱువును—నిర్మించుటకుఁ బూర్వ మిచ్చట, చిలుముత్తూరను పల్లె యొకటి యుండెను. ఈపల్లెకు శా॥ శ. ౧౦౭౫ (క్రీ, శ, 1153-54)వ, సంవత్సరకాలమున, తుమ్మల మల్లరసు కరణముగా నుండెను. ఇతఁడు మాదయ మల్లరసు పౌత్రుఁడు: నాగరసు పుత్రుఁడు. ఈమల్లరసునకుఁ గుటుంబ మెక్కువ: ఆదాయము తక్కువ; కనుక నీతఁడు పేద యయి యుండెను. ఉద్యోగబలమును బట్టి యీపురుషుఁడు ప్రతాపవంతుఁడు గాక పోయినను, సాధుశీలుఁడును—న్యాయవంతుఁడును—అయి యుండెను.

శ్రీక్రియాశక్తి యొడయరు స్వామి యుదయగిరినుండి చిలుముత్తూరునకు వచ్చి, తా నచ్చట తటాకమును గ్రామమును నిర్మింపఁ దలఁచుకొనిన సంగతిని గుఱించి మల్లరసుతో యోచించెను. అందువిషయమయి మల్లరసు మిక్కిలి సంతోషించి, యీపెన్నమాగాణి యిందుల కెంతయుఁ దగి యుండునని విన్నవించెను. పని మొదలుపెట్టుటకు, శా॥ శ. ౧౦౭౫ (క్రీ,శ 1153-54)వ, శ్రీముఖనామ సంవత్సర వైశాఖ ౘ ౧౫ సోమవారమున సమయ మేర్పఱుపఁబడెను. కార్య మారంభించిన పిమ్మట, పెక్కుచోట్ల నుండి జను లనేకులు వచ్చి యందులకుఁ దోడుపడిరి.

శ్రీ క్రియాశక్తి యొడయరు స్వామి పనిచేయించిన విషయము, వింత సంగతియై జనశ్రుతియందున్నది. కూలివాండ్రు సాయంకాలమువఱకు పని చేసిన యనంతరము, అందలి యొక్కొక్కఁడును దనయెదుట నొక చిన్నని మట్టికుప్ప చేసి యుంచుకొనునఁట. తర్వాత స్వామి తన వెండి బెత్తముతో మట్టి కుప్పలను దాఁటుచు, 'మాడి దవనిగె మాడి దష్టు మహారాయ' యనుచు వెళ్ళునఁట. తదుపరి పనివాండ్రు కుప్పలను వెదకి చూడ, నందుఁ దమకష్ట

మునకుఁ దగిన ఫలము కాన్పించుచుండెడిదఁట. కూలివాండ్రలో నొక్క-కండును కష్టమని వెనుదీయక—శక్తివంచన లేక—పట్టుదలతోఁ బాటుపడఁ బ్రేరేచుటకుఁ, దగిన సాధనములలో నిది యొక్కటి యగునేమో.

క్రియాశక్తి యొడయరు స్వామి గ్రామనిర్మాణము చేసిన యనంతరము, తన తల్లి ధర్మాంబ జ్ఞాపకార్థమయి, దానికి ధర్మవర మను నామకరణము చేసెను. తరువాత గ్రామసేవకులను నియోగించి, వారి కందఱకును గార్మికాదాయముగఁ జాలినంత నేల జీవనాధారమునకయి యేర్పఱచెను. గ్రామమును తటాకమును బూర్తిగా నిర్మించినపిమ్మట, క్రియాశక్తి యొడయరు ఆనెగొందికి వెళ్ళి, యచ్చట చన్నకేశవ విగ్రహముఁ దెచ్చి, ధర్మవరమునఁ బ్రతిష్ఠించెను. ఈ మహాపురుషుఁ డిచ్చట పంచప్రతిష్ఠలు చేయించినట్లు తెలియవచ్చుచున్నది; కాని తక్కినవాని విషయ మంతగాఁ దెలియదు. ఒడయరు స్వామి యేడువందల యేండ్ల క్రిందట, చిత్రావతీ నదీ తీరమున నెలకొల్పిన పంచప్రతిష్ఠలలో, నేఁటికిని బహుజనోపయోగకరముగ—విభవాభిరామముగ—వెలయుచు, ఈ మహనీయుని పవిత్రకీర్తి కాదర్శప్రాయముగ నుండునది, పైన వర్ణించిన నిర్మాణత్రయము మాత్రమే.

పను లన్నియుఁ దీఱినవెనుక, మల్లరుసు శ్రీ క్రియాశక్తి యొడయరు స్వామినిఁ దనయింటి కాతిథ్యమునకుఁ బిలిచి, మిక్కిలి గౌరవించెను. ‘నేను నిరుపేదను. నావలనఁ జాలమంది జీవింపవలసియున్నారు. ఆదాయము తక్కువ. అది యీ కుటుంబమునకుఁ జాలదు’ అని మల్లరుసు స్వామికి మనవి చేసికొనెను: తాను విజయనగరమునకు వెళ్లఁదలంచుకొనినట్లును—తన వెంట వచ్చినయెడల నచ్చట ప్రౌఢదేవరాయల నీ విషయమునుగూర్చి యర్థించుట కనువుండునట్లును—సెలవిచ్చెను. స్వామి యానతిచొప్పున మల్లరుసు * విజయనగరమునకుఁ బోయి యచ్చట ప్రౌఢదేవరాయనిఁ జూచెను.

---

* లోకవిఖ్యాతిఁ గాంచిన మాధవ విద్యారణ్యుల విజయనగరము శా॥శ ౧౨౫౮ (క్రీ, శ, 1336-37)వ ధాతు సంవత్సరమున నిర్మింపఁబడినది.

క్రియాశక్తి యొడయరు స్వామి మల్లరసుయొక్క యుత్తమశీలమును గూర్చియు—అతనినుండి తనకుఁ గల్గిన యత్యంతసాహాయ్యమును గూర్చియు—విశదీకరించి, నగరమువారి యాదరమున కీతఁడు మిక్కిలియుఁ బాత్రుఁడగు టను గుఱించి, రాయనికిఁ జక్కఁగాఁ జెప్పెను. స్వామి యాజ్ఞను రాయఁడు శిరసా వహించి, తుమ్మల సీమను ధర్మవరపు వణితము ౩౨ గ్రామములు—పండమేటి స్థలమున కనగాని పల్లెకుఁ జెందిన ౯౦ గ్రామములు—పినాకినీ గడ్డను పప్పూరికిఁ జేరిన ౨౬ గ్రామములు—యాడికి వణితమునకుఁ జేరిన ౩౪ గ్రామములు—మొత్తమున నాలుగు వణితములుచేరి ౧౮౨ గ్రామములు నిర్ణయించి, యందులకు శ్రీముఖ నామ సంవత్సర ఆశ్వయుజ శు ౧౫ నాఁడు తామ్ర శాసనములను వ్రాయించి యిచ్చెను.

క్రియాశక్తి యొడయరు స్వామి గ్రామ తటాకములను నిర్మింపఁ బ్రారంభించిన యైదు నెలలలో వానిని బూర్తిచేసినట్లు, పై యంశములవలనఁ దేలుచున్నది; కాని యీ మహానిర్మాణము లైదుమాసములలోఁ బూర్తియయి యుండెనను విషయము, విశ్వాసయోగ్యముగ లేదు. ఈ పనులు చాలపట్టున కింతకు ముందే కొంతవఱకు జరగియుండవలయును. అందలి కొఱఁత, ఈ మహా పురుషుఁడీ యల్పకాలములోఁ దీర్చియుండ నోపును. తటాక నిర్మాణవిషయ మయిన జనశ్రుతియందలి గాథ యిందుల కాధార మయి యుండునేమో. శాసనములయందీ ప్రస్తావమే లేదు.

శ్రీ క్రియాశక్తి యొడయరు స్వామి వెళ్లి చూచిన విజయనగర మిది కాదు. శా॥శ ౧౦౩౯ (క్రీ, శ, 1117-18) మొదలుకొని ౧౦౭౮ (క్రీ, శ, 1156-57) వఱకు రాజ్యము నేలిన విజయధ్వజుఁడు, తుంగభద్రా నదీ తీరమునఁ దన పేర నొక చిన్నని విజయనగర పట్టణము నిర్మించికొని యుండెను. క్రియాశక్తి యొడయరు స్వామి చూచిన నిదియే యయి యుండవచ్చును. ఇందుఁ బేర్కొనిన ప్రౌఢదేవరాయఁడే విజయధ్వజుఁడు కావచ్చును. ప్రౌఢ దేవుఁ డనునది యాతని సామర్థ్యచిహ్నమయి యుండ నోపును.

మల్లరుసు విజయ సంవత్సరమున మరల విజయనగరమునకుఁ బోయెను. అతఁడు ప్రౌఢదేవ మహారాయల కార్యకర్తయగు సోమదేవ రాయని దయకుఁ బాత్రుఁడయ్యెను; కనుక దొరిగల్లు వణితముఁగూడ శాసన రూపమున వ్రాయించుకొని వచ్చెను.

రెండవయధ్యాయము
పాలనము.

---

౧ విజయ నగర రాజులు.

శా॥ శ. ౧౦౭౫ మొదలుకొని సుమారు రెండువందల యేండ్ల కాలము ధర్మవరము విజయనగర విద్యానగర ప్రభువుల పాలనమున నుండినది; కాని యీ నడుమ ధర్మవరచరిత్ర యెట్టి పరిణామదశలఁ గాంచి యుండెనో తెలుపుటకాధారములు లేవు. శా॥ శ. ౧౪౫౫ (క్రీ, శ, 1533-34) వ, విజయ సంవత్సరమున, అచ్యుత రాయలు విజయనగర సామ్రాజ్యము నేలుచుండిన తరుణమున, సలక రాజు చిన తిరుమలయ్య ధర్మవరమున మండలేశుఁడుగా నుండినట్లు మాత్రము, మల్లప్పనాయనిపల్లె యందలి * శాసనమువలనఁ దెలి

---

* శ్రీమత్ రామానుజాయనమః స్వస్తిశ్రీజయాభ్యుదయ శాలివాహన శకవర్షంబులగు న-బ-౧౪౫౫ అగు న-బ విజయ సంవత్సర కార్తీక శు ౧౨ యిలు శ్రీ మద్రాజాధిరాజ రాజ పరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ అచ్యుత రాయమహారాయలు వజ్రసింహాసనారూఢులు డయి పృథ్వీ సామ్రాజ్యము సేయుచుండగాను శ్రీమాన్మహామండలేశ సలకరాజు చిన తిరుమలయ్య దేవ మహారాజులు యథావిధి వృద్ధాన ద్వాదసి పుణ్యకాలమందు ధర్మవరం పాలంలోను ప్రత్యక్షమై వేంచాయ నవధరించిన మండెం నరసింహదేవరకు ఆరగింపు అచ్యుత రాయమహారాయలు తమకు నాయంకరానకుం పాలింప నవదరించిన ధర్మవరం పాలెంలోన కడపాలం చేసి కట్టించినమల్లప్ప నాయని

యుచున్నది. ఈ చిన తిరుమలయ్య తండ్రి సలకరాజు: తల్లి తిప్పాజమ్మ ఇతఁడు ముసలి తనమునఁ దన తలిదండ్రుల జ్ఞాపకార్థ మయి, శా॥ ౧౪౫౫ (క్రీ, శ, 1533-34) వ విజయ సం॥ర కార్తీక శు ౧౨ నాఁడు, ధర్మవర భాగమునందలి కడపాలములో, మల్లప్పనాయని పల్లెను-లక్ష్మీ నృసింహాలయమును నిర్మించెను. ధర్మవరము చెఱువు నడిమి తూము కాలువ యందలి పంతపునీటితోఁ బండెడి వరిపొలమును, ఇందలి లక్ష్మీ నృసింహదేవుని యర్పగింపనకై శాశ్వతముగ నొసంగెను. ఆయాలయ మిప్పటికిని గొంత శిథిమయి కాన్పించుచున్నది. నాఁటి శిలాఫలకము సయితమీ యాలయమ కెదురుగనున్నది. ఈ మల్లప్పనాయనిపల్లెయే నేఁడు మల్లేనిపల్లె యని పిలుఁబడుచున్నది.

చరిత్ర తునుకలు—అచ్యుతరాయల యనంతరము సదాశివ రాయలును, పిమ్మట రామరాయలును విజయనగరసామ్రాజ్యము నేలిరి. రామరాయలు విజయనగర పాలకులలోఁ గడపటిరాజు. ఇతనికి ద్రోహము చేయ దలంచి తుఱక రాజులను దోడుగాఁ దీసికొని, కోశాధ్యక్షుఁడగు సలక తిమ్మయ్య విజయనగరమును ముట్టడించెను. ఆ సందర్భమున జరగిన యుద్ధములో రామరాయలకుఁ గుడిభుజముగానుండి, సర్వశక్తులనుజూపి, గెలు చేకూర్చినది పాండే పామమప్పనాయఁడు. ఈశూరుఁడు శా॥ శ. ౧౪౯౧ (క్రీ, శ, 1569-70) వ సం॥రమునఁ గొంత సైన్యముతో వెళ్ళి, నిజాంశాహి

పల్లెను ధర్మవరం చెరువు నడిమి తూము కాల్వను పారేపంతమునకు నీరున నీరుకుదర్చిన కాల్వకిందను పండిన వరిమడిన్ని తమతండ్రి సలకరాజుగారికిని తమ తల్లి తిప్పాజమ్మగారికిని పుణ్యంగాను సహిరణ్యోదక దానదారాపూర్వకముగాను శ్రీ నరసింహార్పణంగాను ఆచంద్రార్కంగాను దారపోయిస్తిమి. (శాసనములోని యంశములను సవరింపక శిలాఫలకములో వ్రాఁత ననుసరించి ముద్రించితిమి.)

బట్టి తెచ్చి, రాయలకుఁ గానుకగా నిచ్చెను. అందులకు రామరాయలు మిక్కిలి సంతసించి, హాండే హనుమప్పనాయనికి గౌరవ బిరుదములతోఁ బాటు, నాలుగు గ్రామముల నొసంగి సన్మానించెను. ఈ గ్రామముల నాల్గింటిలో, నొకటి ధర్మవరము. తక్కినవి బుక్కరాయ సముద్రము—కణేకల్లు—బళ్ళారికి కురుగోడు అనునవి. ధర్మవర మిట్లు విజయనగర పాలకులనుండి శా॥ శ. ౧౪౯౧ (క్రీ, శ, 1569-70) వ, శుక్ల నామ సం॥రమున హాండే వారికిఁ జెందినది.


---

౨ హాండే దొరలు.

శా॥ శ. ౧౪౯౧ మొదలుకొని ౧౫౯౪ వఱకు.

హనుమప్పనాయఁడు బుక్కరాయ సముద్రమున వసించి రాజ్యకార్యములఁ జూచుకొనుచుండి శా॥ శ, ౧౫౦౫ (క్రీ, శ, 1583-84) వ, చిత్రభాను సం॥రమునఁ జనిపోయెను. తరువాత నతని కుమారుఁడు పంపానాయఁడు రాజయ్యెను. పంపానాయఁడు రాజ్యమునకు వచ్చిన కొన్ని దినములకు, ధర్మవరమునందలి నగరియెదుట నొక మేడ కట్టించుటకయి, దేశాయి చిన్న వరదప్ప కానతి యిచ్చెను. ఈ యనుమతి చొప్పున చిన్న వరదప్ప మిక్కిలి యందముగ మేడ కట్టించి, పంపానాయని దయకుఁ బాత్రుఁడయ్యెను. పంపానాయఁ డిందులకుఁ బ్రతిఫలముగా, చిన్న వరదప్పకు తుంపర్తి గ్రామమును, ధర్మవరము చెఱువు క్రింద పందుము నేలయు దానముచేసెను. పంపానాయఁడు కొంతకాల మామేడలో ధర్మవరమున వసించియుండెను. అదియే యిప్పుడు పెద్ద యుప్పరిగయని పిలువఁబడుచు, శిథిలరూపము దాల్చుచున్నది. దానికిఁ బశ్చిమదిశను నగరు సంపూర్ణముగ ఖిలమయి పునాది భాగము మాత్రము కాన్పించుచున్నది. ఆఖిలభాగ మిందలి రెండవ పటమున నొక తిప్పవలె గాన్పించుచున్నది. ఈ నగరు పశ్చిమాభిముఖముగ

మిక్కిలి యందముగనుండెనని జనులు చెప్పుకొనెదరు. విజయనగరరాజుల



౧. ప ట ము.
శ్రీరఘుస్వామిగుడి యనఁబడు శుభ్రయి రాయనగరి ప్రాచీనప్రాకారము.

కాలమున నిచ్చట పాలకుఁడుగా నుండిన సలకరాజు తిరుమలయ్యా, దీని కట్టించియుండు నేమొ.

పంపానాయని తరువాత నీతని కుమారుఁడు మలకప్ప నాయఁడు శా॥ శ. ౧౫౧౮ (క్రీ, శ, 1596-97) వ, మన్మథనామ సం॥రమున సింహాసనమునకు వచ్చి ౩౬ సం॥ ములు రాజ్యమేలెను. మలకప్పనాయఁడు రాజ

ము దన కుమారులకుఁ బంచి యిచ్చునపుడు, బుక్కరాయ సముద్రము—అనంతపురము—బుక్క పట్టణములతోఁబాటు, ధర్మవరము సయిత మతని నాల్గవపుత్త్రుఁడగు హంపానాయని భాగమునకు వచ్చెను. పిమ్మట హంపానాయఁడు రెండేండ్లును, ప్రసన్న సిద్దప్పనాయఁడు ౨౭ సం॥రములును, అనంతరము పవాడప్పనాయఁడు పదునొకండేండ్లును, ధర్మవరమునకు పాలకులుగా నుండిరి. ధర్మవర మిట్లు శా॥శ, ౧౫౯౪ (క్రీ, శ, ౧౬౭౨-౭౩) వ, సం॥రమువఱకు హండే దొరల యధీనమున నుండి, తదనంతరము రాయదుర్గమువారికిఁ జెందెను.

---

౩ రాయదుర్గపు దొరలు.

శా॥ శ ౧౫౯౪ మొదలుకొని ౧౬౬౩ వఱకు.

శా॥ శ, ౧౫౯౪ (క్రీ, శ, 1672)వ విరోధికృతు నామ సం॥రమున, ఇది పెద్ద తిమ్మప్పనాయని పాలనమున నుండెను. ఈతఁడు రాయదుర్గపు కోనేటినాయని సామంతుఁడయి యుండెను. ఈతిమ్మప్పనాయఁడు కొంత కాలము ధర్మవరమును ముఖ్యపట్టణముగాఁ జేసికొని యుండెను. విజయ నామ సం॥రమున చిత్రావతీనది పొంగివచ్చుటచేత, నీటివేగమువలన చెఱువు కట్ట తెగిపోయెను. కోనేటినాయఁ డిది తెలిసికొని, వెంటనే దానిని జక్క బెట్టవలసిన దని యుత్తరువు చేసెను; ఆయానతిచొప్పున తిమ్మప్పనాయఁడు తెగిపోయిన భాగమును త్వరలోనే కట్టించెను; కాని మరల వరద వచ్చి మునుపటి భాగమే తెగిపోయినది. ఒక సుమంగలి నందులకు బలి యిచ్చిన గాని కట్ట నిలువలేదఁట! ఈవిషయమయి జను లొక కథ చెప్పుకొనియెదరు. ఆగాథ యిచ్చట క్లుప్తముగ వ్రాయఁబడును.

ఎన్నిమారులు ప్రయత్నించినను కట్ట నిలువలేదు. నాయఁడును—గ్రామములోని పెద్దలును—మిక్కిలి చింతింపఁ జొచ్చిరి. అట్టి తఱి బాలుఁ

డొక్కఁడు—అయిదేండ్లవాఁడు—శివయాని, గంగాభవాని యొక్క సుమంగలిని గోరుచున్న దనెను. ఈవాక్యము విని యూరిపెద్దలు మఱింత విచారమునకు లోనయిరి. ఆసమయమున ఒడ్డెవారి కాంత యొకతె వారియెదుట నిలిచి, 'మీరింతులకయి చింతిలవలదు. నే నైదువను: గంగాభవానికి మిక్కిలి యుఁ దగిన దానను. నాజనులమేలునకై గంగయొడిలోఁ జేరుట నాకుఁ బరమ సంతోషము.' అని నుడివెను. వెంటనే యామె వెనుక మరలెను. ఆస్త్రీపేరు తిమ్మమ్మ. తిమ్మమ్మ తనయింటికిఁబోయి స్నానము చేసి—పసపుగుడ్డలఁ గట్టుకొని— కాలుసేతులకును మొగమునకును తాలికిని పసపు పూసికొని, చెవాకులను కుంకుమమును ధరించెను. ఆమె తనయిష్టము నింటివారికిఁ జెప్పి, చల్లని మాటలతో వారిని సమాధానపఱచి, మగని పాదములకు నమస్కరించి, అత్తమామలతో సెలవుగైకొని యిలువెడలెను. ఇట్లామె బయలుదేఱి వీధిలో నడచుచుండ, స్త్రీలనేకులు విచారముతోఁ గన్నుల నీరు నించుచు, ఆమెవెనుక నడువఁ దొడఁగిరి.

తిమ్మమ్మ చక్కఁగా చెఱువునొద్దకుఁ బోయి, యచ్చట కట్ట తెగి యుండిన భాగమున నిలిచి, చుట్టునున్న జనులతోఁ దనపయి మృత్తిక పోయవలసినట్లు చెప్పెను. అచ్చటఁ జేరిన వారందఱును మహావిచారముతో నామెమీఁద మన్నుపోసిరి. పిమ్మట ఱాలచే గట్టు భద్రముగాఁ గట్టఁబడెను. ఆమెజ్ఞాపకార్థమయి * యచ్చోట జను లొక చిన్నగుడికట్టి, దానికి

---

*తటాకమునందలి జలము తగ్గుటచే మెఱక నేలలకు నీరెక్కనందున, పొలములలోని పైరుపచ్చలు శుష్కించి సోలి పోవుచున్న సమయమున, దైవకృపచే సువృష్టియయి - చిత్రావతీ నదీ ప్రవాహ మెక్కుడయి - రెండు దినములలో చెఱువునిండి, క్రమక్రమముగ నతిశయించెను. అట్టితఱి క్రీ|| శ|| 1919-వ సం||రము సెప్టంబరు నెల 30-వ తేది మంగళవారమున, చెఱువు నందలి నీరింకను వృద్ధియగుట వలన, కట్ట వీర దిమ్మమ్మగుడి భాగమున మరల క్రుంగి, జనులకు మిక్కిలి భీతిఁగొల్పెను.

"వీరదిమ్మమ్మగుడి'యని పేరు పెట్టిరి. ఆగుడికి నేఁటికిని ఒడ్డవారే పూజారులయి యున్నారు. ఈగాథయందలి యద్భుతవిషయ మెంతవఱకు సత్యమో మే మిప్పుడు విమర్శింపజాలము; కాని పరులమేలునకై ప్రాణత్యాగమునకైన నియ్యకొని, పరహితార్థబుద్ధితో దానిని సంతోషపూర్వకముగఁ బాలింపఁగల్గిన, యాసామాన్యస్త్రీజీవిత మసాధారణ మయినదని మాత్రము, విన్నవించుచున్నారము.

---

౮ తర్వాతి రాజులు.

శా॥ శ. ౧౬౬౩ మొదలుకొని ౧౬౯౮ వఱకు.

శా॥ శ ౧౬౬౩ (క్రీ, శ, 1741-42)వ, దుర్మతినామ సం॥రమున, కనుముక్కల కోట విషయమయి అనంతపురము నందలి రామప్పనాయనికిని- కోనేటి నాయనికిని- రెండుతడవలు పోరు జరిగినది. కోనేటినాయఁడే రెండుపర్యాయములు నోడిపోయి, చివర కాప్రయత్నమే మానుకొనెను. అది మొదలు ధర్మవర మెవరి యధీనమున నుండినదియుఁ జక్కఁగాఁ దెలియదు. కోనేటి నాయని యనంతర మీగ్రామము గోలకొండవారికిఁ జెందె ననియు, తదనంతరము పదునాఱు సంవత్సరముల కాలము వారి యధీనముననే యుండె ననియు, పిమ్మట రాయదుర్గపు వేంకటపతి నాయనికిఁ జెందినదనియు, ఒకానొక శాసనము నుడువుచున్నది; కాని యందలి కాలమానసంఖ్య చరిత్రాధారములకు మిక్కిలి వ్యత్యస్తముగా నుండుటయు గాక, కొన్ని యంశములు సహితము సందర్భములుగా లేవు.

---

౯ తురకలు.

శా॥ శ. ౧౬౯౮ మొదలు ౧౭౨౦ వఱకు.

శా॥ శ, ౧౬౯౮ (క్రీ, శ, 1776-77)వ మన్మథనామ సం॥రమున అనంతపురభాగముతోఁ బాటుధర్మవరము శ్రీరంగపట్టణపు నవాబగు బహదరు

హైదరాలీకిఁ జెందెను. అతనికుమారుఁడు టిప్పూసుల్తాను సింహాసనమునకు వచ్చినపిమ్మట, 'మహామ్మదు అమరపు సాహేబు' అను తురక, పాలకుఁడుగా నీప్రాంతములకుఁ బంపఁబడినట్లు తెలియుచున్నది. నాఁటిదినములలో ధర్మవరమునఁ దురకలే కొత్వాలుపదవిలో నుండియుండవలయును. ధర్మవరమున పేటలో నుండెడి యూరచావడి (రెడ్డివారిచావడి), యిప్పటికిని కొత్వాలుచావడి యనియే పిలువఁబడుచున్నది. ఈగ్రామమున కొత్వాలు వారనఁబడుచుండు మహామ్మదీయు లీ వంశస్థులే యయియుందురేమొ.

శా॥శ ౧౭౨౦ (క్రీ, శ, 1798-99)వ కాళయుక్తి సంవత్సర మాఘ మాసమున టిప్పూ సుల్తాను యుద్ధరంగమునఁ జనిపోయెను. తదనంతరము మైసూరి రాజ్యమును, దానికిఁ జేరియుండిన బళ్ళారి మండల భాగముతోఁ బాటు ధర్మవరమును, ఆంగ్లవర్తకుల వశమయి బ్రిటిషు పాలకులకు లోఁబడెను.

---

౬ ఆంగ్ల ప్రభుత్వము.

శా॥శ. ౧౭౯౯ (క్రీ, శ, 1877-78) సం॥రము మొదలు.

ఆంగ్ల ప్రభుత్వ మిచ్చట ప్రారంభమునొందిన దినములలో, ఇటీవలఁ జీల్పఁబడియుండు కడప—కర్నూలు (కొంత భాగము)— బళ్ళారి—అనంతపురము—ఈ మండలము లొకే ఖండముగా నుండెను. ఖండ మెట్లు విస్తరించియుండెనో ఖండభాగములు సహిత మట్లే విస్తరించియుండెడివి. నాఁటి దినములలో నీ ఖండమునందలి తాలూకాలలో మొదటిది బళ్ళారియు, రెండవది ధర్మవరము నయి యుండెను. ఇటీవల వేఱుచేయఁబడిన కల్యాణ దుర్గము సహిత మప్పుడు ధర్మవరమునకే చెందియుండెడిది. ఈ రెండు తాలూకాలు గాక మిగిలిన వన్నియును వీనికంటెను జిన్నవి. ఆకాలమున బళ్ళారి తాలూకా తహశ్శీలుదారునకు రు ౧౨౦ లును, ధర్మవరము తాలూకా తహశ్శీలుదారు

నకు రు ౧౧౦ లును, తక్కిన వారికి నూటికిఁ దక్కువగను వేతన మేర్పడి యుండెను.

నాఁటికి రక్షక శాఖ వేఱుగా నుండలేదు. ఒక్కొక తహశ్శీలు దారునకును ౧౨౦ కిఁ దక్కువకాని సేవకు లుండెడివారు. వీరే రెవిన్యూ వ్యవహారములను పోలీసు పనులను గూడ చూచుకొనుచుండిరి. వీరందఱికిని తహశ్శీలుదారు ప్రధానాధికారిగా నుండెను. కనుకనే యప్పటి తహశ్శీలు దారునకు 'హెడ్ ఆఫ్ పోలీస్' అనియు నామాంతరముండినది. నాఁటి వ్యత్యస్త మింతకంటె నధికముగాఁ దెలియదు; కాని యప్పటి విశేషముల లో 'దివిటీ సలాము' అనునది ముఖ్యమైనది. కార్యాలయమునందలి క్రింది యుద్యోగియులును—సేవకులును—ప్రతిదిన సాయంత్రములయందు, తమ పను లను చాలించిన వెనుక, తహశ్శీలుదారుని పీఠమున కెదుట రెండు వరుసలుగా ముఖాముఖిగా నిలుతురు. ఈ వరుసలకు మొదట భటుఁడొకఁడు దివిటీని బట్టుకొని నిలిచియుండును. దఫేదారు దినచర్య వినిపించును. అనంతరము సేవకులును—ఉద్యోగియులును—హాజరు చెప్పుచు, ఒక్కరొక్కరుగా తహ శ్శీలుదారునకు సలాముచేయుచుఁ గదలిపోవుదురు. ఇది యప్పటి ముఖ్య ధర్మములలో నొక్కటి యయి యుండెను.

ఆంగ్ల ప్రభుత్వ మేర్పడకమునుపు మహారాష్ట్రులవలనను తుఱకలవల నను జను లెట్టి కష్టమునకు గుఱి యయి యుండినదియు, లోక మెఱుఁగని క్రొత్త సంగతి కాదు. ఆ కాలమున నీ దేశమునం దంతటను ప్రబలి యుం డిన చిన్న చిన్న రాజ్యముల రాజులు- పాలెగాఁడ్రు- నొకని రాజ్యముపయి నొక్కఁడు పడి, పలుమఱు జనుల మాన విత్తములఁ గొల్లగొనుచుండుట సహజముయియుండెను. ఏవేళ నేమి సంభవించునో యని, లోకము చాల భయపడుచుండెడిది. ఆంగ్ల ప్రభుత్వ మారంభమయిన పిదప, ప్రజల యాను కూల్యతకుఁ దగిన కట్టుదిట్టము లనేకము లేర్పడినవి. ప్రజలలో శాంతియు— సుఖమును—నాటుకొనుటకయి, పాలకు లన్నివిధములఁ బ్రయత్నించి, పెక్కు—

సౌకర్యములఁ గల్గించిరి. ప్రభుత్వము వారి యీ మహోపకారములను ప్రజలు మఱచియుండలేరు. ఈ కృతజ్ఞతా భావము తోడిజనులయందువలె, ధర్మవర ప్రజకు నొక యంగమయి యున్నది. మొదటినుండియు ధర్మవర ప్రజలు విశ్వాసపాత్రులే యనుటకు, ప్రభువులనుండి వారు పొందిన సన్మాన గౌరవములే యాదర్శములు. పూర్వభాగ మింతటితోఁ బూర్తిచేయుటకు ముందు, ఇట్టి యాదర్శ పురుషులలో నొక్కఁడగు దేశాయి నారాయణప్పను గూర్చి, కొన్ని పంక్తులు వ్రాయుట యవసరమని తోఁచినది.

దేశాయి నారాయణప్ప స్మార్త బ్రాహ్మణుఁడు. ఉలచకమ్మ తెగకుఁ జెందిన పురుషుఁడు. కౌండిన్యస గోత్రజుఁడు. క్రీ, శ, 1761 వ సంగరమున జన్మించెను. ఈతఁడు ప్రభుత్వోద్యోగమునఁ బ్రవేశించి, కర్నల్ మన్రో ప్రభువు అనంతపురమునకు మొట్టమొదటి కలెక్టరుగా వచ్చియుండిన సమయమున, నతనికిఁ గుడి భుజముగా నుండి పనిచేసెను. అనంతపురపు పట్టపుదొర సిద్ధ రామప్ప యన్నకుమారుఁడగు వసంతరాయని విషయమున, ప్రభుత్వము వారికి సంశయము కలిగినతఱి, కడపయందు హుజూరు మునిషీ యుద్యోగముననుండి, యీ నారాయణప్ప, వసంతరాయునిఁగూర్చి మన్రో ప్రభువునకు ముచ్చలికా వ్రాసి యిచ్చి, సిద్ధ రామప్పకుఁ జెందవలసి యుండిన వేతనము, న్యాయముచొప్పున వసంతరాయనికిఁ జెందునట్లు చేసెను.

కర్నల్ మన్రో ప్రభువు చెన్నపురి గౌర్నరుగా వెళ్ళినపిమ్మట, ప్రభుత్వమువారు గుణాతిశయమునుబట్టి, నారాయణప్పకు ఎనిమిదివందల రూపాయల వేతనము నిర్ణయించి, చెన్నపురి రవెన్యూబోర్డు దివాను పదవి నొసంగిరి. మొట్టమొదట దివాను పదవి నలంకరించిన పురుషుఁ డీతఁడేను. జనులందఱకును మిక్కిలి చక్కఁగాఁ దెలిసిన బుజుప్రవర్తనము, ఈ మహా పురుషున కొక యలంకారమయి యుండెను. న్యాయధీరతయందును—కార్య దీక్షయందును— హితాచరణమునను—ఈ మహనీయుని కెనయగువార లా కాలమున నుండినది యరుదు. ఇట్టి గుణనిధి కనుకనే పాలకులు జీవమాన


పర్యంత మొక పల్లకి నొసంగి, యీ పురుషుని గౌరవించిరి. బంగారు నీరు దాపిన కోట్ ఆఫ్ ఆర్మ్సు (Coat of Arms) అను ప్రభుత్వచిహ్న మీతని పల్లకి ముఖభాగమున వెలయుచుండినది. దానిని మోయు బోయిలకు దొరతనమువారే జీతముల నిచ్చుచుండిరి. ఈతఁడు సంక్రాంతిఁ గోరినప్పుడీతని పుత్ర పౌత్రపర్యంతము మూఁడు తరములవఱకు నుపకారవేతన మందునట్లనుగ్రహించుటలో, దొరతనమువారికీ పురుషునియెడ నుండిన సాదర భావము వ్యక్తము కాఁగలదు.

ఉపకారవేతనము నంది యీ కీర్తివంతుఁడు స్వస్థలమగు ధర్మవరమున నుండినంత కాలము (జీవమాన పర్యంతము), ధర్మవరము తాలూకా తహశ్శీలుదారు, తన పరివారముతో ననుదినమును సాయంసమయములయం దీతని మేడకు వెళ్ళి, దివిటీ సలాము గౌరవము నీమహాపురుషునకు సమర్పించుటయు నేర్పడెను. ఇందువలన నీమహనీయుని యుద్యోగ ధర్మమును—న్యాయధీరతను—ప్రభుత్వము వా రెంత చక్కఁగా గమనించి యుండినదియు, మన మూహించుట సులభము.

ఈ పురుషుఁడు తన తండ్రి పేర సుబ్బరాయనిపేట యను నొక నివేశము నిర్మించెను. చిత్తూరు మండలము నందలి వాయల్పాడు పురమున, నీతఁడు తటాక ప్రతిష్ఠ చేయించినట్లు తెలియుచున్నది. ధర్మవరము—సుబ్బరాయనిపేట-వాయల్పాడు-రామేశ్వరము-కాశి-ఈ పురములయం దితఁడు శివప్రతిష్ఠలఁ జేయించినట్లును తెలియుచున్నది. ఇంతియగాక కాశీనగరము నందొక యన్న సత్రము నయితము నెలకొల్పినట్లు ప్రతీతి. కాశీ రామేశ్వరములలో శివ ప్రతిష్ఠలుచేసి వచ్చిన పిమ్మట, ధర్మవరము చెఱువు కట్టమీఁద పది దినములు జరపించిన సంతర్పణమునుగూర్చి, జనులు చెప్పుకొనెడి విశేషముల యందు, ఈ మహనీయుని విశాలదృష్టి విస్పష్టము కాఁగలదు.

నారాయణప్పకు వేంకటరావు—గుండప్ప—గోపాలరావు—బాలకృష్ణరావు—రామరావు—అనఁబడు కుమారు లైదుగు రుండిరి. వీరిలో రెండవ

పుత్రుఁడగు గుండప్ప తక్క, బాలకృష్ణరావు గోపాలరావు లనువారు శిరస్తదారు పదవియు, తక్కిన యిద్దఱు తహశ్శీలుదారు పదవులను బొందియుండిరి. పెద్ద కుమారుఁడగు వేంకటరాయఁడును, వేంకటరాయనికి కుమా



౩ వ పటము.—ధర్మ యజ్ఞేశ్వరము సంబంధి కోట గోడయు.

రులు లేనందున నతని పిమ్మట నాతని కడపటి తమ్ముఁడగు రామారావును, తన యనంతరము తనసంబంధమయిన యుపకారవేతనము ననుభవించునట్లు,

నారాయణప్పయే నియమ మొనర్చెను. ఈ మహనీయుఁడు ధర్మవరమున నిర్మించియుండు శివాలయము కొంచె మెచ్చుతక్కువగా హంపిక్షేత్రమునం దలి యాలయములఁ బోలియున్నది. మూఁడవ పటమును జూడుఁడు. అందు దీని గోపురమును ముఖమండపమును నూత్నముగఁ గాన్పించుచున్నవి. అందలి లింగము కాశీనగరమునుండి తేఁబడినది. పూజాదుల యవసరమునకై మాన్య క్షేత్రము లీయఁబడియుండెను. ఈ మహనీయుఁడు డెబ్బది యెనిమిదేం డ్లుజీవించి క్రీ, శ, 1839 వ యేటఁ గీర్తిశేషుఁడయ్యెను. ఈ వంశస్థు లిప్పటి కిని నున్నారు.

క్రీ, శ, 1808 వ సం॥రమున, బళ్ళారిమండలము బళ్ళారి కడపయను రెండు ఖండములుగఁ జీల్పఁబడినది. పిమ్మట నేఁబది సంవత్సరముల యనంతరము, క్రీ, శ, 1859 లో రక్షకశాఖ యేర్పడినది. క్రీ, శ, 1882 వ యేట బళ్ళారి నగర, బళ్ళారి అనంతపుర మను రెండు ఉపఖండములుగ విభజింపఁబడినది. తొలుత నీ యనంతపురమండల మేడు తాలూకాలుగా నుండెను. ఇటీవల కదిరి తాలూకా దీనితోఁ జేర్పఁబడినది. ధర్మవరము తాలూకా రెండు భాగములుగాఁ జేయఁబడినది. ధర్మవర మీ తాలూకా యందుఁ గేంద్రస్థానమున (నడిమిచోటు) నున్నది.


(ఉత్తరభాగము)

మూఁడవయధ్యాయము

సీమాది నిర్ణయము.

౧. స్థలనిర్ణయము.— భారతప్రపంచమున పశ్చిమాంధ్ర దేశమున అనంతపుర మండలమున పెన్న మాగాణిలో చిత్రావతీతీరమున ధర్మవరము


నిర్మింపఁబడినదని, యీ శిలకే తెల్పి యుంటిమి. పదునొకండవ శతాబ్దమున ననఁగా నిప్పటి కెనిమిదివందల యేండ్ల క్రిందట, నిది కల్పింపఁబడిన దనుటయ్యు, చదువరు లెఱుంగుదురు.



౧ వ పటము —— ధర్మవర గ్రామ పటము.

౨. హద్దులు.—ధర్మవర భూభాగమునకు తూర్పున తుమ్మల రావుల చెఱువు మల్లా కాలువ సీమలును, దక్షిణమున మల్లా కాలువ పోతుల నాగయ్య

పల్లి ప్యాయదిండి భూములును, పశ్చిమమున రేనాటిపల్లి కుడితూరు పొలములును, ఉత్తరమున గొట్లూరు తుమ్మల ప్రదేశములును ఉన్నవి.



౩ వ పటము.— ధర్మవర గ్రామము (తోట).

3. మైపఱపు.—ఈ సీమయందలి నేలయంతయు నొకే విధమయిన చదునుగా లేక కొంతవఱకు మిట్ట పల్లములుగా నున్నది. ఈ ప్రదేశభాగమున నచ్చటచ్చట లక్ష్మీదేవి గుట్టలు-ఎఱ్ఱగుడ్డము-నల్లగుట్టలు-పిల్లిగుట్టలు-

మొదలగు చిన్న పాటి ఱాల తిప్ప లున్నవి. మొత్తముమీఁద నిది పశ్చిమోత్తరములనుండి తూర్పునకు వాలియున్నది.

౪. భాగములు.—ప్రకృతస్థితిని బట్టి యీసీమను గ్రామము చెఱువు మెఱక పల్లము అని నాలుగు భాగములుగాఁ జేయవచ్చును. ఇందు గ్రామము, పేట కోట వెలికోట అని మూఁడు ముఖ్యభాగములుగ నున్నది. ఇందలి వ్యాపారస్థలము పేట. ప్రధాన స్థానము కోట. పూర్వ మీకోట చుట్టును బలమైన యొక ప్రాకారపుగోడయు, దాని వెలుపల నగడ్తయు నుండినవి. అవి యిప్పుడు సంపూర్ణ శిథిలావస్థ నందియుండినను, చిన్న యుప్పరిగ దగ్గఱ వాని తొల్లింటి వైభవముఁ జాటుటకుఁ జాలిన, చిన్ననిగుఱుతులు మాత్ర మిప్పటికిని గోచరించుచున్నవి. మూఁడవపటమును జూడుఁడు.

౫. చెఱువులు —ఈ గ్రామమున కొక చెఱువుమాత్రమే యున్నది. అది శ్రీ క్రియాశక్తి యొడయరు స్వామివలన నిర్మింపఁబడిన దని వెనుకఁ జెప్పియుంటిమి. వంక పేరను నామాంతరము గల చిత్రావతి - మోటమొగ్గ వంక - యనఁబడు రెండు నదులపై నీ తటాక మాధారపడి యున్నది.

౬. కాలువలును-చిత్రావతియు—శ్రీ క్రియాశక్తి యొడయరు చెఱువున కేడు మరవ లున్నవి. చెఱువు పూర్తిగా నిండిన పిమ్మట, నీ రింకను వృద్ధియయినప్పు డది మరవలపైఁ బొరలి, ప్రవాహరూపము దాల్చును. అట్టి ప్రవాహజల మంతయును రెండు మూఁడు కాలువలుగా నేర్పడును. కొంత దూరము ప్రవహించిన తరువాత నివి యేకమయి, తూర్పునకుఁ దిరిగి, పెన్నలోఁ గలియును. అదియే చిత్రావతి.

౭. కుంటలు.— ఈసీమయందుండు కుంట లేదు. వీనికి నీటి యాదరువులేదు. కొన్నిఁటి కుండినను వాని జల మెందులకును బనికిరాదు. ఇరేదుఁ గొన్నిఁటియందు గడ్డి ఆకుచెట్లు తుమ్మచెట్లు పెరుఁగును; కాని యవి రయితుల యధీనమున నుండుటవలన నితరుల కుపయోగింపవు.

౮. బావులు.—ఇందు ముప్పదియైదు దిగుడుబావు లున్నవి. చెఱువున నీరు లేని సమయమునఁ బైరు పచ్చల కుపయోగించునవి, వీనిలో సగ



౬ వ పటము.

శ్రీక్రియాశక్తి వొడయరు చెఱువు : ఊరి ముందటి వరద పాఱుదల.

ముసకంటె నెక్కుడుగ నున్నవి. కొన్ని జనులు త్రాగుటకును, గుడ్డ లుతుకుకొనుటకును, వినియోగించును. పశువులఁ గడుగుట కానుకూల్య మయిన వియుఁ గొన్ని యున్నవి. అయిదుమాత్రమె మెందులకును బనికిరావు. పాడు

పడిన మాన్యములు సహిత మింకొకటి రెండు గలవు. ఇవియుఁగాక చేదబావు లచ్చటచ్చట నున్నవి.

నాల్గవ యధ్యాయము

నేల-పంటలు-పన్నులు.

౧. సీమావిస్తీర్ణము.—గ్రామపరిమితి 77 ఎకరములు, 92 సెంట్లు. పోరంబోకు 2287 ఎ. పల్లము 1621 ఎ, 93 సెం పన్ను రు 13082-5-0 లు. మెట్ట 4562 ఎ, 97 సెం. పన్ను రు 1170-1-0 లు. నేలమొత్తము 8549 ఎ, 85 సెం. ఇందలి యినాము తీరువ పల్లము 1681 ఎ 51 సెం. పన్ను రు7189 0-0లు. ఇనాం తీరువ మెట్ట 967 ఎ, 42 సెం. పన్ను రు 275-11-0 లు. పన్ను మొత్తము రు 13252-6-0 లు. పండెడు ధాన్యము రమారమి 12050 పుట్లు. పుట్టి యనఁగా 1600 సేరులు. ఇందు దేవాదాయ ధర్మాదాయము 692 ఎ, 67 సెం. 1305 వ ఫసలీకి సరియయిన 1896 వ సం॥ రము నందలి నేల పన్ను రు 4941-0-0 లు. కందాయ నిర్ణయము (Settlement) వలన నేర్పడిన పన్ను రు 6282-0-0 లు. ఇందు నీరెత్తుటకు రెండురూపాయలు త్రోసివేయఁగా కందాయమున వృద్ధి యగుపడినది రు 1335-0-0 లు. పూర్వ మొక యెకరమునకు రెండణాలు మొదలు ఒక రూపాయ వఱకు మెట్ట నేలలకును, ఒకటిన్నర మొదలు పన్నెండు రూపాయల వఱకు మాగాణి నేలలకును, భూ కందాయ ముండెను.

౨. నేలభేదము.—ఇచ్చటి నేల మెట్టయనియు, పల్లమనియు రెండు విధములుగ నున్నది. మెట్ట భాగమును ఖుష్కీయనియు, పల్లమును తరీ యనియు చెప్పుట వాడుక. తరీ నేలయే మాగాణి. ఈ మాగాణి చాటికట్టు గరుగు బంక రేగడ యని మూఁడు తెగలుగా నున్నది. వాన నీటితో మాత్ర

ము పైరుచేయఁ బడునది మెఱక నేల. ఇదియు ఎఱ్ఱచెట్టి చౌటికట్టు తువ్వ నేల యని మూఁడు తెగలు గలది.

3. పైరులు.—(మాగాణి-తోఁట) ఇచ్చటి ముఖ్యమయిన పంట వరి. మాగాణి నేలయందు వరి విస్తారముగా పైరు పెట్టఁబడును. తోఁట భూములలో బావినీటి సాహాయ్యముతో జొన్నలు రాగులు కొఱ్ఱలు, మార్చి మార్చి పైరు పెట్టఁబడును. వీనితోఁబాటు పప్పుగింజలును తీఁగ చెట్లును కూరగాయలును కూరాకుచెట్లును పైరు చేయఁబడును. మెఱక నేలలో, ఆరుక ప్రత్తి సజ్జ మొదలగు కాయధాన్యములును, ఆముదాలు నూగులు వేరుసెనగ లోనగు చమురుగింజలును, ఉలవ పెసర మున్నగు పప్పుగింజలును బండింపఁబడును.

౪. నేలవిలువ.—పూర్వము పంటలవలన నేలపన్ను తీఱుటయే కష్టముగా నుండెననియు, వానిఁ జెల్లింపలేక రయితులు పలుమాఱులు గుజీయగుచుండి రనియు, పెద్దలు చెప్పుకొనుచుండెడివారు. ఇప్పటి కిరువదియేండ్ల క్రిందటినాఁడు సహిత మిచ్చటి భూములు మిగుల జబ్బుస్వభావముగలవిగా నుండెను; కనుక విలువయు నప్పుడు హెచ్చియుండలేదు. నాఁడు నాఱురూపాయల వెల చేసిన యెకరము, నేఁడు వేయి రూపాయల పదింపున కెక్కుచున్నది. చాలచట్టున కేచేటను చెఱువునకు నీరు వచ్చుచుండుటయే, వెల హెచ్చుటకుఁ గారణ మయి యుండును; కాని నేలలు సత్తువ గలవి యగుటచేతనే కాదు. ఇవి యిట్లు విలువయందు హెచ్చుటచే, వీని మూలమున రయితుల కపరిమితాదాయ ముండునని తలంచుట, కెంతమాత్రము నాస్పదము లేదు. ఒక యెకరమున కయ్యెడు సేద్యవ్యయము - కర్షకుని కుటుంబవ్యయము - పన్ను - పండెడుధాన్యము-వ్యయము-పోఁగా, రయితునకు మిగిలెడు నాదాయ మీదిగుకఁ జూపఁబడు చున్నది.

౫. ఆదాయవ్యయముల పట్టీ:—ఎకరము నేలయందలి పంటలో వ్యయములుపోఁగా రయితు పొందెడు నష్టము.

దున్నుట—చదును చేయుట	బంకరేగడ.				కరుగునేల.			
	మడకలు మనుష్యులు	రూ.	అ.	ద.	మడకలు మనుష్యులు	రూ.	అ.	ప.
తొలిచాలు, మడకలు	5	3	2	0	3	1	14	0
చదునుచేయుటకు మగవాండ్రు	2	0	10	0	1	0	5	0
ఇరుచాలు, మడకలు	5	3	2	0	3	1	14	0
చదునుచేయుటకు మగవాండ్రు	3	0	15	0	2	0	10	0
గనిమలు కొట్టుటకు	2	0	10	0	2	0	10	0
పిట్టక (మూఁడవ) చాలు మడకలు	10	6	4	0	5	3	2	0
చదునుచేయుటకు మగవాండ్రు	4	1	4	0	3	0	15	0
కలక (నాలుగవ) చాలు, మడకలు	4	2	8	0	3	1	14	0
చదునుచేయుటకు కూలివాండ్రు	6	1	14	0	4	1	4	0
ఎరువుమోయుటకు ఆఁడువాండ్రు	6	1	2	0	6	1	2	0
ఎరువు 20 బండ్లకు		10	0	0	20	10	0	0
పచ్చియాకు 2 బండ్లకు		10	0	0	2	10	0	0
తొలికలుపు ఆఁడువాండ్రు	50	7	13	0	40	6	4	0
మారుకలుపు ,,	25	3	14	6	16	2	8	0
ఆరుమాసముల నేల పన్ను		4	0	0		3	0	0
కుటుంబ వ్యయము ముగ్గురికి 6 నెలలకు బియ్యము		50	0	0		50	0	0
పై వెచ్చములు		24	0	0		24	0	0
గుడ్డలు		14	0	0		14	0	0
వ్యయము మొత్తము		147	2	6		133	6	0
పండెడు ధాన్యము సరాసరి	1¼ పు	125	0	0	1⅛ పు.	112	8	0
గడ్డి 8 బండ్లు		15	0	0	2 బం.	10	0	0
వచ్చుబడి ఎకరమునకు		140	0	0		122	8	0

దున్నుట—చదునుచేయుట	బంకరేగడ				గరుగు నేల			
	మడకలు మనుష్యులు రూ.	అ.	ద.		మడకలు మనుష్యులు రూ.	అ.	ద.
వ్యయము ఎకరమునకు	147	2	6		133	6	0
వచ్చుబడి	140	0	0		122	8	0
రయితునకు నష్టము	7	2	6		10	14	0

౬. కర్షకుని కష్టము.—కుటుంబవ్యయము, నేలపన్ను, సేద్యవ్యయము, పోఁగా లాభమునకు మాఱు నష్టమే వచ్చుచున్నదనుట, పైపట్టీవలనఁ దేలెడి సారాంశము. పన్నులు చేతినుండి యచ్చుకొనవలసిన (పంటలుపండని) దినములలో, కృషకునకుఁ గల్గెడు కష్టమును గూర్చి వేఱుగ వ్రాయఁ బనిలేదు. రయితు లిది గమనించుట లేదు: ఆయవ్యయములను లెక్క పెట్టుటయుం లేదు. వారు గుడ్డిగాఁ బనిచేయుటయు, వ్యయముల కప్పులు చేయుటయు, పండిన ధాన్యము నంగడింటికిఁ బంపుటయు, నిలువ సొమ్ము (ఋణము) వడ్డితోఁబాటు పెరుఁగుటచే ఋణములక్రింద భూములఁ గుదువ యుంచుటయు, నగుచున్నది. చివరకప్పులవారు వాని నాకర్షించుకొనుటయుం జరుగుచున్నది. రయితు దరిద్రుఁడగుట కింతకంటెను బ్రబలాదర్శమేమి కావలయును? ఒకరయితు పొలమునందలి పంటమీఁదనే యాధారపడి యుండక, సేద్యపుఁబనులు ముగిసినపిమ్మట నితరవిధముల ద్రవ్యమును కూర్చుకొనుట కెడముండునని తలంచుటయు న్యాయమే; కాని యన్నియెడల నట్లు లేతటస్థింపదు. ఎట్లయినను ఒక ఎకరపు నేలయందుఁ బండెడు ధాన్యపు వెలలో సేద్యవ్యయమును-వ్యవసాయదారుని కుటుంబ పోషణమునకుఁ గావలసిన ద్రవ్యమును-తీసివేయఁగా మిగులు లాభములో, సగము మాత్రము పన్నులమూలమున రాఁబట్టుకొనుచున్నామని తలంచెడు పాలకులు, ఈ విషయమును గమనించి, రయితుల పురోభివృద్ధికిఁ దగిన మార్గముఁ గల్పించుట యవసరము.

అయిదవ యధ్యాయము

జనులు-జాతులు-వృత్తులు.

౧. బండారము, పచ్చికబయలు, జనులు.—1895 వ సంవత్సరపు లెక్క ప్రకారము గ్రామమున 155 బండ్లు, 577 మడకలు, 1 నీలితొట్టి, 5 గానుగలు (ఇందు నూనె గానుగలు చెఱకు గానుగలు చేరినవి), 172 మగ్గములు (కంబళి నూది మగ్గము లిందు చేరినవి) నుండెను. జంతు సముదాయమున - ఎద్దులు ఎనుప పోతులు 1311, ఆవులు 587, ఎనుములు 681, నాలుగేండ్ల యీడునకు లోఁబడిన దూడలు 618, గొఱ్ఱెలు మేఁకలు 1017, గుఱ్ఱములు 9, గాడిదలు 58, ఉండినవి. పశువులకు చేలయందు గడ్డియు, చెఱువునను జలాధారములలోను నీరును, లభించుచుండెను. కాని పచ్చిక బయళ్ళు వేఱుగా నాఁటికిని నేఁటికిని ఏర్పడి యుండలేదు. 1911వ సం॥లో 3645పురుషులు-3741 స్త్రీలు-మొత్తము 7386 జనులుండిరి. ఇందు 6070 హిందువులు-1286 మహమ్మదీయులు-29 క్రైస్తవులు- 1 ఇతరులు. నాఁటి లెక్క ననుసరించి యిచ్చట జనులు కాఁపురముండెడియిండ్లు 1583. 1919 వ సం॥ రమున 2158 నివాసగృహము లుండినట్లు తేలినది.

౨. అభివృద్ధి.—ఇప్పటి (1919 వ, నాఁటి) కిరువది యైదు సంవత్సరముల క్రిందటికంటె, నీ గ్రామము నేఁడెక్కువ వృద్ధిదశయందున్నదని చెప్పవచ్చును. నాఁడీ గ్రామ మింతటి గృహసంఖ్యయు జనసంఖ్యయుఁ గలిగి యుండలేదు. మఱియు నీపురమునఁ బూరిగుడిసెలే మెండుగా నుండినవి. అంగళ్ల వాడయందు సహితము మిద్దెటిండ్లు మిగులఁ గొలఁదిగాఁ గానిపించుచుండెను. ఈ గ్రామమునందంతటను మొత్తమున నాలుగు మేడలకంటె హెచ్చుగా లేకుండెను. వ్యవసాయాభివృద్ధి మిక్కిలి తక్కువ. ఆ దినములయందు పౌరులలో, అన్ని తెగలవారిలోను బీద లెక్కుడుగా నుండిరి.

వారి కష్టాలు పుట్టుట దుస్తరముగ నుండెను. స్వల్పఋణమున కెన్నియో కట్టుబాట్లును ప్రయాసములును నుండెడివి. ధనికులు తమ క్రింది ఋణస్థుని బానిసవలె భావించుచుండిరి. ఋణగ్రస్థుఁడు వెంపొందుటయే కష్టముగా నుండెను.

ఆ దినములలో నిచ్చటి ముఖ్యమయిన చేతిపని నేఁతయే; అయినను నూలు బ్రతుకు విస్తారముగను పట్టునేఁత బహుస్వల్పముగను నుండినది. నేఁతగాండ్రలో నిరుపేదలు విరివిగ నుండిరి. ఈజనులలో తలరుమాళ్లు కొనుట కయిన శక్తి చాలనివార లనేకులు. వీరిలోఁ గొందఱు మర్యాదగల చోటికి వెళ్లవలసి వచ్చినపుడు, తమయొద్ద నుండిన నూలుపడుగులనే చుట్టుకొని పోవుచుండెడివారు. విద్యావిషయమున సహిత మిది చాల వెనుకఁ బడియుండెను. స్వభాషను మాత్రము నేర్పు వీధిబళ్లు రెండు మూఁడుండినవి. అప్పుడప్పుడే యినుపదారి యేర్పడి యుండుటచేతను, ఇతర ప్రాంతజనులతో నిచ్చటివారి కెక్కుడు సంబంధము కలుగకపోవుటవలనను, వ్యాపారవృద్ధికి మార్గము లేకుండుటయే గాక జనులకు వ్యాపారసౌలభ్యము కూడ తెలిసియుండెడిది కాదు. నాఁ డిచ్చట లోహవిక్రయ నిషద్యలు రెండును, వస్త్రాపణములు రెండును నుండినవి. తక్కినవన్నియుఁ జిల్లర యంగళ్లు. అప్పటికి మద్యాపణ మంగళ్ళ వాడయందే యుండెను. వయసు చెల్లినవారును, దేవీభక్తులలోఁ గొందఱును మాత్రము గోప్యముగ-బహుస్వల్పముగ-దానిని (మద్యమును) స్వీకరించుచుండిరి; కనుక నా దినములయందుఁ ద్రాగుఁబోతుల సంఖ్యయు నత్యల్పముగానే యుండెను.

3. భాషలు.—ఇందలి ప్రధానభాష తెలుఁగు. బ్రాహ్మణులు కొందఱు కన్నడమును-మహమ్మదీయులు తురకమును - మరాటీలు మహారాష్ట్రమును గృహభాషగా వాడుకొనుచున్నారు. కార్యాంతరులై వచ్చి, యిచ్చట నివాస మేర్పఱచుకొని యుండు దాక్షిణాత్యులు ద్రావిడమును, మార్వాడీలు మార్వాడీ భాషయు వాడుచున్నారు. రాజకీయ విషయములయం దాంగ్లమే యుపయోగింపఁబడుచున్నది.

౪. నాగరకత.—నగరవాసుఁ డయ్యును సదాచార సంపన్నుఁడు గాక, కేవలము ఉడుపుల సింగారమును బట్టియే నాగరికుఁ డనిపించుకొను నెడల, నట్టి వేషమే యుత్తమనాగరకతకు సంపూర్ణలక్షణ మని తలంపఁ జాలము. సదాచారశీలుఁ డగు గ్రామ్యుఁ డనాగరికుఁ డనియు భావింపఁ జాలము. నాగరకత వట్టి బాహ్యవేషమున నే గాక, ముఖ్యముగ నాచారము నను సమ్మిళితమై యుండుట బాగు. ఇట్టి ఆచారము అనాచారము అను మాటలనే సులభమైన యర్థమునఁ జెప్పవలసి యున్నప్పుడు, మడి మైల యని యందుము. ఈమడి మైల విషయములోఁ గొందఱి భావము మిక్కిలి సంకుచితముగను భిన్నముగను నున్నది. శూద్రునియాచారమును బ్రాహ్మణుని యనాచారమును ముప్పునకు మూల మనునుడి, సర్వసామాన్యముగా జను లందఱిలోను ప్రాఁకికొనియున్నది. బ్రాహ్మణుఁ డాచారవంతుఁడుగ నుండి తీరవలయు ననియు, శూద్రుఁ డట్లుండనే రాదనియు నిందలినిశ్చయార్థము; కాని శూద్రుఁ డాచారవంతుఁడుగ నుండనే రాదనుటకంటెను, ఆచారవంతుఁ డుగ నుండుట యతనికి సులభసాధ్యము కాదని చెప్పుటలోఁ గొంచెము గుణ ముండునేమొ. ఎట్లైనను నైవాక్యము నిమ్నుల నుద్ధరించుట కెంత మాత్రమును దోడ్పడఁ జాలదు. కనుక నిది విశాలహృదయుని నిర్మల భావము కానేరదు. ఉదయమే లేచి, సచేలస్నాన మాచరించి, నుదుట విభూతి నలఁది, సంధ్యాదిక్రియలఁ గావించి, నిర్మలవస్త్రములను ధరించుట మాత్రమే యాచారమున కర్థమని తలంచువారు పెక్కుఁరు. ఆచారమునం దిది యొకభాగము కావచ్చును; కాని యిందుచేతనే యది పూర్తి యైనదని తలంచుట పొరబాటు. 'ఇన్ని యాచారములలోన నెక్కు డగ్రము సకల భూతంబులందును సదయుఁ డగుట' ఇత్యాది పూజ్యవచనములు పవిత్రా చారమునకుఁ బ్రమాణములు. ఇట్టి యాచారప్రియు లగు నాగరికు లిచ్చట మిక్కిలి తక్కువ.

౫. జాతులు—జాతులలెక్క లనేకములు. అందు ముఖ్యులు బ్రాహ్మ ణులు. చిరకాలము నుండియు మిక్కిలి వన్నెకెక్కిన బ్రాహ్మణోత్తముల

కిది వాసయోగ్యముగ నుండెను. తొల్లింటి బ్రాహ్మణులలో వైదిక మండలికిఁ జెందిన పండితు లత్యంత ప్రజ్ఞా నిధులుగ నుండిరి; కనుకనే మఠాధిపతులు సహితము, ఆచార వ్యవహార ప్రాయశ్చిత్తా ద్యధికారములను సంపూర్ణముగ వైదికులకే యొసంగియుండిరి. ఆయధికారగౌరవము మాత్ర మిప్పటికిని వైదికుల కున్నది. ఇందలి తదితరజాతుల తెగలు అగసాలె, ఈడిగ, ఉప్పర, ఒడ్డె, కమ్మర, కాఁపు, కుమ్మరి, కురుబ, కోమటి, క్రైస్తవ, గాండ్ల, గొల్ల, గౌని, చాకల, జంగము, తుఱక, తొగట, దేవాంగము, పట్టేకారి, పింజరి, బలిజ, బెస్త, బోయ - భట్టు, భోగము, మంగలి, మరాటి (ఆరె), మాల, మాదిగ, మేదర, లింగధారి,వడ్రంగి సాతాని, సాలె మొదలయినవి.

౬. వృత్తులు.—ఇందలి యగసాలె, కమ్మరి, వడ్రంగి, తెగలు, అలంకారములు-సేద్యపుఁ గొఱముట్లు-ఇంటిపనిముట్లు చేసి, యందువలన జీవించుచున్నారు. ఈడిగ, కాఁపు, తుఱక, బలిజ, మరాటి, మాదిగ, మాల (చాలవఱకన్ని) జాతులవారు, కృషి నుత్తమజీవికగాఁ జేసికొని యున్నారు. ఉప్పర, ఒడ్డె, గొల్ల, పింజిరి, బోయ తెగలు కూలివలనను బావిఁగొట్టి యిండ్లు కట్టుటచేతను జీవించుచున్నారు. తొగట,దేవాంగము, పట్టేకారి, సాలె తెగలకు గుడ్డలు నేయుట ముఖ్యజీవికగా నున్నది. భోగము గీత నృత్యాది విద్యలఁ గఱచుటయు, సాతాని నీలి యద్దుట గుడ్డలు నేయుటయు, గాండ్ల నూనె తీయుటయు, కిరస్తాని మతవిషయమై ప్రసంగించుటయు, నాయా తెగలకు ముఖ్యవృత్తు లగుచున్నవి. మేదరి బుట్టలల్లును. తుఱక మరాటి తెగలలోఁ గొందఱు గుడ్డలు కుట్టుదురు. కుమ్మరి, చాకలి,మంగలి జాతులవారు కులోచితవృత్తులను నడపుదురు. కోమటులకు వ్యాపారము ముఖ్యము. బ్రాహ్మణులలోఁ గొందఱు ప్రభుత్వసేవకోద్యోగములవలనను, మఱికొందఱు క్షేత్రార్జితములగు భూముల యాధారమువలనను జీవించుచున్నారు.

౭. కృషి.—అన్ని వృత్తులలోను కృషిని బోలినది లేదనుట బహుజనాభిప్రాయము. ఇది లక్షణకర మయినదియు లోకరక్షణకర మయి

నదియు నయియున్నది. 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' 'కృషి వాణిజ్య గోరక్షాః సర్వేషామ్ శ్రీ సమృద్ధిదాః' 'శ్రీకృషి సర్వమానవులు చిత్తమునం గొని మేలుగాంచుడీ' మున్నగు వచనములవలనఁ గృషి సర్వమానవులకు నుత్తమవృత్తి యగుచున్న దనియు, నిది యన్వయసంపాదనమునకు ముఖ్య సాధన మయినదనియు, నేర్పడుచున్నది. కాని, కృషి నవవికర్మలలోఁ జేరు చున్నది; కనుక గృహస్థున కిది వర్జనీయ మయియున్న దని, 'మానవ ధర్మ చంద్రిక' ప్రబోధించు చున్నది. మఱియు బ్రాహ్మణుఁడు కృషి చేయుట మహాపాతక మనియు, కర్షకుఁడు బ్రాహ్మణునకు ధాన్యము దానము చేయకుండుట బ్రహ్మహత్యాదిదోష మనియు, అది శాసించు చున్నది. కృషి గృహస్థునకు వర్జనీయ మయి యుండఁ గర్షకుఁడు ధాన్యము దానము చేయుట యెట్లు పొసఁగును? బ్రాహ్మణుఁడు కృషి చేయుట మహాపాప మగు నేని, పరుల సొమ్మున కాసించక కష్టమును దలంపక, భార్యాపుత్రులతో జీవమాన పర్యంతము సేద్యముచేసి, గ్రాసము గడించిన బమ్మెరపోతనార్యుని గతి యేమి? ఈ మానవధర్మచంద్రికా శాస్త్రములోని పాపనిరూపణ ఘట్టముల నాతఁడు చూచి యుండలేదు కాఁబోలును!

౮. చేతిపనులు—ఇచ్చటి చేతిపనులలో నేత చాల ముఖ్యమయినది. ఈ వృత్తియం దిది చెన్నపురి రాజ్య భాగమునకుఁ గేంద్రస్థాన మని చెప్పవచ్చును. ఇప్పటికి రమారమి నూఱు సంవత్సరములనుండి యీ గ్రామమున నేత వాడుకలో నున్నది. కదిరి తాలూకా కుటాగుళ్ళ ప్రాంతముల యందు లభించు చుండిన 'కదిరి కోర' యనఁబడు ముతుక పట్టు (Rough silk) వలన నిచ్చటి వారు 'తెల్లపూల చీర' 'కలీపూల చీర' 'పీతాంబ' రాదులను మిక్కిలి యరుదుగ నేయుచుండిరి. ఎఱుపు పట్టులో నల్లనినూలు మిశ్రమముచేసి, ఊదావన్నె గల తల రుమాళ్ళను సహితము సిద్ధము చేయుచుండిరి. ఆ కాలమున నిచ్చట పట్టు నేతమగ్గము లొకటి రెంటికంటె నెక్కువ లేకుండెను. కదిరి కోర నిలిచి పోయిన తర్వాత నిచ్చటివారు చిన్న బళాపురము - బెంగుళూరు మున్నగు చోట్లకు కాలినడకతో వెళ్ళి, తమకుఁ గా

వలసిన పట్టు తెచ్చుకొను చుండెడివారు. ఇప్పటి కిరువది యయిదు సంవత్సరముల క్రిందట కూడ, పట్టునేత మిక్కిలి తక్కువగనే యుండెను. అప్పుడీ గ్రామమున నేఁత మగ్గములు నాలుగయిదు మాత్రమే యుండినవి. నాఁటి దినములలో నూలు నేఁత విస్తారముగా నుండెడిది. ముతుక నూలు వలన తెల్ల చీరలు దుప్పటి పోరువలు చల్లడపు గుడ్డలు సహితము నేయఁబడు చుండెను. నాలుగయిదు రూపాయలకు మించని 'మూకంచు-గుండ్లంచు' నూలు కోకలును, ఇరువది రూపాయలకు హెచ్చని 'ఆనెబొప్పి-పులానెబొప్పి' యను పేరుగల పట్టుచీరలును విశేషముగా వాడుకలో నుండెను. ఇప్పుడు వాని రూపు మాసినది. ప్రకృత మీగ్రామమం దంతటను, పట్టునేఁత మగ్గములే వ్యాప్తిఁ జెందినవి. నూలు చాల యరుదయినది. బహువిధ వర్ణములును విలువలును గల, పట్టుదుకూలము లనేకము లిప్పు డిచ్చట సిద్ధమగుచున్నవి. అన్ని కడల నీయూరి చీర లెక్కుడుగఁ బ్రసిద్ధిఁ గాంచినవి. జరీలో మంచి బుటేదారీపని చేయుటకు, తగిన సామర్థ్యము గల నేర్పరులిచ్చట నున్నారు. చెన్నపురి పారిశ్రామిక సంఘము (Industrial Association Madras) వారి జాతీయనిధి (The National Fuud) పక్షమున,అఖిలభారత తంతువాయుల పోటీపరీక్ష (All India Weaving Compitetion), 1908 వ సంవత్సరమునందు చెన్నప్రోలున జరగినది. ఆపరీక్షకు హిందూదేశమునందలి బరోడా మున్నగు ననేకస్థలములనుండి, తంతువాయులు విస్తారముగాఁ బ్రయత్నించి, చెన్నపట్టణమునఁ జేరి యుండిరి. అట్టి సందర్భమున నీ ధర్మవరము నుండియుఁ గొందలు నేఁతగాండ్రు చెన్నపట్టణమునకు వెళ్లి, యందుఁ దమ సామర్థ్యముఁ జూపి, సోదర జనులతోఁ బాటు తామును బతకములను, ధనరూప మగు నుచితపారితోషికములను బొందియున్నారు.

౫. బాటలు.—బుక్కపట్టణము పెనుగొండ కల్యాణదుర్గము అనంతపురము తాడిపత్రి గ్రామముల బండిబాట లిచ్చట కలియుచున్నవి. నేఁటి కిరువది యాఱు సంవత్సరముల క్రిందట ౩'—౩౩/౮" వృత్తి పరిమితిఁ

గల మూఁ డినుపదారు లిచ్చట నేర్పడినవి. ఇందు మొదటిదయిన గుంతకంటి మార్గమున, 1892 వ సంIIరము మార్చి నెల 1 వ తేదీన మొట్ట మొదటి బండి బయలుదేఱినది. తరువాత నిరువది దినములకు, మార్చి నెల 20 వ తేది వాయల్పాడునుండి యిచ్చటికి, రెండవ మొదటిబండి నడచినది. పిమ్మట నొక యేఁడాదికిఁ బయిన నిచ్చటినుండి హిందూపురమునకు, 1893 వ సంIIరము ఏప్రిలు నెల 23 వ తేదీన మూఁడవ మొదటిబండి వెళ్లినది. ఇట్లు పొగబండ్లు బయలుదేఱిన దినమున, జను లాయా కార్యస్థానముల యొద్ద విస్తారముగ గుమిగూడి, మహాసంతోషముతో వాని పోకడఁ జూచుచు, ఫల పుష్పాదులను విరివిగ (వానికి) సమర్పించి, వినోదించిరి. ఈ సంధి స్థానమున నొక విదేశ భోజనశాల యున్నది. నేఁటికి నాలుగు సంవత్సరముల క్రిందట, స్వదేశ భోజనశాల సహిత మొకటి నెలకొల్పఁ బడినది. ఇందలి యుద్యోగీయుల యుపయోగార్థమయి, యొక యుచిత వైద్యశాల యున్నది. ఇటీవల యూరోపా మహాసంగ్రామ కారణమున, గుంతకంటి నుండి బెంగుళూరికిని ముఖ్యముగా బెంగుళూరి నుండి గుంతకంటికిని - బోయెడి శకట పంక్తులలోఁ గొన్నిఁటి నాపియుంచుటతోఁబాటు, టిక్కెట్ల ధరయు వృద్ధి నొందినది. కాని స్థలాభావముచేత జను లీబండ్లలో మిక్కిలి త్రోక్కట బడుచుండుట మాత్రము తగ్గలేదు. రైల్వేవాలకు లీ విషయమయి తగిన సౌకర్యముల నొనర్చుట యుక్తము. ఇనుపదారి యేర్పడి, మండలాంతర వాసులతో సంబంధ మెక్కుడయిన యనంతరమే, యీ గ్రామము సర్వ విధముల నభివృద్ధి నొందెననుట యతిశయోక్తి కాఁజాలదు.

౧౦. ఎగుమతులు.—ఇచ్చటినుండి వడ్లు విశేషముగా నితర చోట్లకుఁ బంపఁబడును. ఇందలి మంచినూనె మిక్కిలి ప్రశస్తమయినది. ఊలవలు మిక్కుటముగా బళ్ళారికిని - చెన్నపురికిని - ఎగుమతి చేయఁబడును. నానావిధములగు పట్టుగుడ్డలిందు నుండి పలుతావులకుఁ బంపఁబడుచున్నవి.

౧౧. మరలు — ఈయూరియం దిటీవల సెనగకాయల మరలు మూఁడు స్థాపింపఁబడినవి. ఈమూఁడింటికిని జాలినంత పని యుండినట్లు

తోఁచదు. ఇందులో నొకటిరెండు వడ్ల యంత్రములుగాఁ గూడ నుపయోగింపఁబడుచున్నవి.

౧౭. మత్తుపదార్థములు — అభిని, గాంజాయి, కల్లు, సారాయి, మున్నగు మత్తుపదార్థము లిచ్చట నుపయోగింపఁబడుచున్నవి. ఇందు కల్లు సారాయి మఱియు బీరు విరివిగ విక్రయింపఁబడును. కఱవు దినములలోఁ గూడ నీవ్యాపారము తగ్గినదికాదు. కూటికి-గుడ్డలకు- మాత్రము కఱవు గల్గినను, మత్తువస్తువుల కేమాత్రమును గఱవు రాలేదు. ఈ పదార్థములు బండ్లకొలఁది దిగుమతనే యున్నవి. వానిని బుడ్లకొలఁది జనులు త్రాగుచునే యున్నారు. దారిద్ర్యదేవత వెంబడించుచునే యున్నది. ఇందుల కొక చిన్న నిదర్శనము చూతుఁము. 1908-909 సంత్సరముల నడుమ యు-పి-20 డిగ్రీల ఘాటుగల సారాయి, డ్రాము 1 కి రు 0-2-8 ల వెల యుండెను. ధరఖాస్తుదారుఁడు నెలకు రూ 178 లు మాత్రమే చెల్లించుచుండెను. సంవత్సరమునకు దాదాపు 810 గాలనుల సారాయి వ్యయమగుచుండెను; కాని ఆయేట ధరఖాస్తుదారున కాదాయము లేదు. 1919 వ సంవత్సరమున నీపదార్థము యు. పి. 30 డిగ్రీల ఘాటునకుఁ దగ్గింపఁబడెను. విలువయు హెచ్చు చేయఁబడెను. ధరఖాస్తుదారుఁడు చెల్లింప వలసినది నెలకు రు 675 లు గా నుండెను; కాని సంవత్సరమునకు దాదాపు రెండు వేల గ్యాలనులు వ్యయమగుచున్నట్లు మదింపు చేయఁబడెను. కనుక ధరఖాస్తుదారున కెక్కువ యాదాయమే గిట్టుటకుఁ గారణ మయ్యెను. మత్తు తగ్గించుటవలన నిది జనుల కంతబాధాకరముగా నుండదనియు, వారి త్రాగుడును బూర్తిగాఁ దొలఁగించుటకయి వెలకూడ హెచ్చుచేయుచున్నామనియు, దొరతనము వారనుకొనవచ్చును. ద్రావకము నందలి ఘాటును తగ్గించి వెల హెచ్చుచేయుటవలన, సామాన్యజనులు దాని నధికముగాఁ గొని త్రాగఁజాలరు. కనుక, జనులలో మధుపానమును గ్రమక్రమముగా క్షీణింపఁజేయుట కిది మంచి యుపాయముగ నున్నదని, ప్రభుత్వము వారు తలంప వచ్చును; కాని అది యట్లు జరగుట లేదు. ద్రావకముయొక్క—

మత్తు 20 డిగ్రీలనుండి 80 డిగ్రీలకు దిగినను - డ్రాము వెల రు 0-2-8 నుండి రు 0-4-0 ల కెక్కినను - నాఁటికన్న నేఁడు విక్రయింపఁబడెడు గ్యాలనుల సంఖ్యకు మాత్రము, తఱుగు రాలేదు; కావున లాభమునకును గొఱఁత లేదు. పదిసంవత్సరములనాఁడు 20 డిగ్రీల ఘాటుగల సారాయి నొకఁడు 1½ డ్రాము మాత్రము పుచ్చుకొని తృప్తి పడుచుండెను. ఇప్పుడు ఘాటు తగ్గింపఁబడుటచేత, నాఁడు 1½ డ్రామువలనఁ దృప్తిపడు చుండినయతఁడు, అదె మత్తు గలుగుటకై నేఁడు 2¼ డ్రాముల ద్రావకము త్రాగుచున్నాఁడు. కొంద ఱింకను హెచ్చుగనే త్రాగుచున్నారు. నాఁడు నాలుగణాలు వెచ్చపెట్టుట కష్టముగ భావించినవాఁడు కూడ, నేఁడు దినమునకు పది పండ్రెండణాలు వ్యయముచేయుటకు సులభముగ వాడుకపడియున్నాఁడు. 1909 వ సం॥ రమున 800 గ్యాలనులు వ్యయమగు చుండిన సారాయి, 1919 వ సంవత్సరమున రెండువేల గ్యాలనులకుఁ బెరుఁగుటయే యిందులకు నిదర్శనము. వెల హెచ్చుచేయుట జనులను బాగుచేయుట కని ప్రభుత్వమువారు తలంచిన తలంపు, వారి యాయువృద్ధికిని జనుల వినాశమునకును మిక్కిలి కారణమగుచున్నది; కావున నిందు విషయమై అమెరికా రష్యాపాలకులు చూపిన యుత్తమత్యాగమును, ఆంగ్లపాలకులు సహితము ఇంకనైనఁ జూపి, మత్తుపదార్థ విక్రయమును బూర్తిగా మాన్పించి, జనుల నుద్ధరింపఁ బ్రార్థితులు.

ఆఱవ యధ్యాయము

పాఠశాలలు - కట్టడములు.

౧. పాఠశాలలు.—ప్రస్తుత మిచ్చట నొక లండను మిషను సంఘమువారి పాఠశాలయు, ఒక స్థానికసంఘమువారి పాఠశాలయు, రెండు బాలికా పాఠశాలలును, రెండు రాత్రిబడులును, మూఁడు వీధిబళ్ళును,

ఉన్నవి. ఇవి గాక మహమ్మదీయపాఠశాలలు రెండు (బాలురకొ కటియు బాలికల కొకటియు) ఉన్నవి. మిషను పాఠశాల సుమారు ఇరువది సంవత్సరముల నాఁడు, రెవరెండు విల్లియము హింక్లి దొరవారిచే నెల

౭ వ పటము.

రెవరెండు విల్లియము హింక్లి దొరవారు.



కొల్పఁబడినది. మొట్టమొదట నిది యొక చిన్నవి యద్దెయింటి స్థాపింపఁ బడి, మొదటియేటఁ బదిరూపాయలు మాత్రము, సాహాయ్యధనము (Grant) పొంది యుండెను. ఇందులకు గాను మూఁడువేల రూపాయల వ్యయముతో 1910 వ సం॥మున నొక భవనము కట్టఁబడినది. 1918 వ సం॥ వ

మున నీ పాఠశాల రు 730 ల సాహాయ్యధనము (Grant) పొందినది. ప్రకృతము దీని యభివృద్ధికై శ్రీ ఎఫ్ ఎల్ మార్గన్ దొరవారు శక్తివంచన లేక, సర్వవిధములఁ బరిశ్రమము సల్పుచున్నారు. 1915 వ సం॥ రము సెప్టంబరు నెలలో స్థానిక పాఠశాల యేర్పడినది. బాలికాపాఠశాలల రెండింటిలో నొకటి మిషను వారిది. రెండవది స్థానిక సంఘమువారు 1919 వ యేట స్థాపించినది. రాత్రి పాఠశాలలు రెండును కీర్తిశేషులైన టి. ఎన్. వేంకటస్వామి నాయఁడుగారిచే, సంఘసేవా సమితి పక్షమున 1917 వ యేట నెలకొల్పఁబడినవి.

౨. ప్రాతకట్టడములు — ఇచ్చటి యుప్పరిగలు రెండును ప్రాచీన నిర్మాణములే. ఇందలి పెద్ద యుప్పరిగ రెండంతస్థుల మేడ. శిథిలరూపమును దాల్చుచున్నది. (రెండవపటమును జూడుఁడు.) చిన్నయుప్పరిగ యనఁబడు రెండవకట్టడము కూడను ఖిలమగుచున్నది. (మూఁడవపటమును జూడుఁడు.) ఇచ్చటఁ బ్రతివత్సరమునను కార్తిక శు ౧౫ నాఁడు, నేతిలోఁ దడిపిన క్రొత్త తలపాగా నొకటిని దగులఁబెట్టుట, యాచారమయి యున్నది. దేశాయి నారాయణప్ప కట్టించిన సత్రము పేటలోఁ బాడుపడియున్నది. ప్రాతకచేరి యనునది నేలసమ మయినది. ఇది కోటలో దేశాయి నారాయణప్ప మేడ కెదురుగానుండెను. రాచనగరు పెద్ద యుప్పరిగకుఁ బశ్చిమభాగమున కొన్ని గజముల దూరములో నుండినది. అది కూడ సంపూర్ణముగ శిథిలమయినది. రెండవ పటమునం దొక తిప్పవలె కాన్పించునది దీని ఖిలభాగమె. దీని గోడముక్కలపై నొకశిశువు కూరుచుండి యుండుట మీ రందుఁ జూడవచ్చునేమొ. చరిత్రరచనకాలమున నిది పునాదిభాగము మాత్రము కాన్పించుచుండెను.

3. సత్రములు.—ఇచ్చట పది సత్రము లున్నవి. గొప్పవా రుండుటకును బీద లుండుటకును జనులు వినోదార్థమయి విహారము వెళ్లినప్పుడు వంటలు చేసికొనుటకును బాటసారులు దిగుటకును ఇతరులు బాడుగలు

నిచ్చి కాఁపురముండుటకును ఏర్పడినవి కూడ నిందు చేరినవి. పరదేశులగు యాచకు లుండుటకు మిక్కిలి యుపకరించునది, అడ్డగిరి కృష్ణప్పగారి సత్రము.

౪. సమాధులు—ఇందలి సమాధు లెనిమిది. వీనిలోఁ గొన్నిఁటఁ బ్రతిదిన దీపారాధన జరగును. కొన్నిఁటియందు సంవత్సరమున కొక్కపర్యాయ మారాధనమాత్రము జరగును. ఇవిగాక మఠములు-సాముగరిడీలు- కొన్ని యున్నవి. మఠములు లింగధారులకు సంబంధించినవి. సాముగరిడీలు ప్రకృతము పాడుపడినవి.

౫. మసీదులు—మహామ్మదీయప్రార్థనాలయము లగు జుమ్మామసీదు పేటలోఁ గొలఁది కాలము క్రిందటఁ గట్టఁబడినది. నమాజు కట్ట గ్రామమునకుఁ బశ్చిమమున నున్నది. మహామ్మదీయులు సంవత్సరమునకు రెండుమారు లిచ్చటఁగూడి, ప్రార్థనలు సలుపుదురు. గ్రామమున పీర్లచావడు లెనిమిది యున్నవి.

౬. దేవాలయములు—ఇందలి దేవాలయముల సంఖ్య ముప్పది. పేటలోనివి 13; కోటలో నుండునవి 11; పురబాహ్యమునఁ గలవి 6. ఇందు క్షుద్రదేవతాలయములు సహితము చేరినవి. వీనిలోఁ గొన్నిఁటియందు దినపూజయుఁ గొన్నిఁటిలో వారపూజయుఁ గొన్నిఁట సంవత్సరపూజయు జరగును దీపారాధనమాత్రమే చేయఁబడునవి కొన్ని యున్నవి. మఱియు నిందు పూజాదులులేక నామకార్థముగ నుండెడి యాలయము లేదు.

హట్టీవారి శివాలయము—ఇది యూరి ముందటి మఱవ దగ్గఱ, చెఱువునకుఁ బడమటి గట్టునఁ బూర్వాభిముఖముగా నున్నది. ఇందలి లింగము కాశినుండి తేఁబడినది. హట్టీ సుబ్బరాయఁడుగారు కాశీక్షేత్రమునకుఁ గాలినడకతో వెళ్ళి లింగమును దెచ్చిరి. వారిట్లుపోయి వచ్చుటకు మూఁడు సంవత్సరముల కాలము పట్టినది. ఆసందర్భమున వీరికుమారులు శివరామప్పగారు ధర్మవరమున సిరస్తాదారు పదవియందుండి, యాలయమును నిర్మించి, 1850 వ సం॥ రమున, శివలింగము నందుఁ బ్రతిష్ఠ చేయించిరి.

౨. మాన్యములు — ఆలయములను నిర్మించి, యందు విగ్రహములను నెలకొల్పి, పూజాదులు సక్రమముగ నడచుటకై - ప్రతిష్ఠాపకు లారగింపునకయి - మాన్యక్షేత్రముల నుంచుట వాడుక. ఒకభక్తుఁ డిట్లు నేలతీసి, యం దాలయములనునిర్మించి, విగ్రహములను నెలకొల్పి, మహావైభవముతో సమారాధనలఁ గావించి, మాన్యముల నేర్పఱచుట, నామప్రతిష్ఠకే కదా? మన యర్చకులలో నీతత్త్వము నెఱిఁగి దానిఁ బాలించువా రెందఱు? వర్తమాన కాలమున నాలయముల యందలి విగ్రహప్రభావముల కంటెను, పూజారుల మహిమయే హెచ్చిపోయినది. ఈ గ్రామమునందలి కన్యకా పరమేశ్వరి యాలయమునకు, 1906-907 సంవత్సరములయందు, రంగయ్య యను పేరుగల బ్రాహ్మణుఁ డర్చకుఁడుగా నుండెను. దేవికి రంగయ్యగారు నిత్యాభిషేక క్రియల నెంత చక్కఁగా నెఱవేర్చి యలంకరించుచుండిరో గాని, యతని యర్చనావిధానమును గూర్చి మాత్రము, చాటువుగాఁ గొన్నివాక్యములు బయలుదేఱియుండినవి. కొంతకాలము క్రిందట నొకవిలేఖకుఁ డాంధ్రపత్త్రికకు వ్రాసినట్లు, భక్తులిచ్చిన మాన్యములను ధనవంతులు వడ్డిభోగ్యముల కుంచుకొని, వానిని న్యాయస్థానముల కెక్కించి, యందు వేలము పాడించి, కొనకు తామే యాక్రమించుకొనుచున్నారనుట నిజము; కాని యీనామములను ధనవంతులు లాగుకొని ధర్మకర్తల కీర్తిఁ బాడుచేయుచున్నారని, ధనవంతులఁ దెగడుట బాగు కాదు. ఇందులకుఁ బునాదిపురుషులు పూజారులై యున్నారు. ఆరాధన లపహాస్యము లగుచున్నవి. దత్తక్షేత్రములు నానాఁటఁ దగ్గిపోవుచున్నది. ఈలోపములను సవరించువారే లేనందున నవి గబ్బిలముల కునికిపట్టు లయి పాడువడుచుండ, నవీనాలయము లింకను బెరుఁగుచుండుట విపరీతము. చివరకివి యన్నియు శూన్యములయి, కుక్కలకును గోక్కురాజులకును ఖరాళికిని వాసస్థానములయి, వెనుకటివాని ననుకరించు నేమోయను సంశయము పొడముట సహజము; కనుక నిట్టికుయదానములకయి నిరర్థకముగ వెచ్చింపఁబడెడు ద్రవ్యము, బీదబాలజన విద్యాభివృద్ధికయి వినియోగించుట మిక్కిలి క్షేమకరము.

౮. ఉత్సవములు— ఇచ్చటఁ బ్రతివత్సరమునను క్రమము తప్పక జరగెడి యుత్సవములు కొన్నియున్నవి. వైశాఖ శు ౭ మొదలుకొని పూర్ణిమ పర్యంతము చన్నకేశవ విగ్రహమునకు, వాహనోత్సవములు పదమూఁడు జరగును. ఇందు విజయ రథారోహణోత్సవ మొకటి. ఇది వైశాఖ శు ౧౩ న జరగును. ఆశ్వయుజ శు ౧౦ న (శమీపూజ) విహారోత్సవము - కార్తీక శు ౧౨ న తెప్పోత్సవమును-కార్తీక శు ౧౫ న కృత్తికోత్సవమును - పుష్య శు ౧౧ న ముక్కోటి గరుడవాహనారోహణోత్సవమును జరగును ఇంతియ గాక కామదహనమును మొహరమును గూడ బ్రతివత్సరమునను జరగును.

ఏడవ యధ్యాయము.

నీటి వసతి-నేలవసతి.

౧. నీటి గొట్టములు.—బహుకాలమునుండి యీగ్రామము కలరా వ్యాధికిఁ బుట్టినిల్లై యుండెను. చాలమట్టునకుఁ బ్రతివత్సరమును, గొన్ని సమయములయందు సంవత్సరములో రెండు పర్యాయములును గూడ, నిది పొడచూపుట సహజమయి యుండెను. దొరతనమువారిది గమనించి, తఱచుగా నిట్లు కలరా వ్యాపించుచుండుటకుఁ గల కారణమును దెలిసికొనుటకయి 1912 వ సం॥ రమున, స్యానిటరీ కమీషనరు గారిని బంపిరి. వారిచ
యిందలిజనులలో విశేషభాగ ముపయోగించునది తటాకజల
ని బరీక్షించి, పురజనులు వాడెడు చెఱువునీరు మిక్కిలి
మయినదని వ్రాసిరి. తరువాత నిందలి యుచితవైద్యా
త్రవ్వింపఁ బడియుండిన చేదబావిలోని నీటిని, రసాయనశా
క్షించి, యందలినీరు ప్రశస్తమయిన దని నిర్ధరించి, దాని
యచ్చటనుండి నీటిగొట్టముల నేర్పఱుప నుద్దేశించిరి. 19

నిది నిశ్చయింపఁబడి, 1915 వ సం॥ రమున పని ప్రారంభమునొందీ, ఫలరూపముఁ దాల్చినది. ఇందులకు 21000 రూపాయలు వ్యయ మయ్యె నని తెలియుచున్నది.

౨. సంఘములు.—ఇంతవఱకు నిచ్చట నాటకసమాజములు రెండును భజనమందిరములు మూఁడును తదితర సంఘములు నాల్గును నుండినవి. బహుసంవత్సరములుగా పేటయందొకటియు, కోటలో నొకటియు నాటక సమాజములు రెండు వేర్వేఱుగాఁ బనిచేయుచుండినను, సంఘభావ బలము దుర్బలముగ నుంటచేత, నవి నడుమనడుమ చెదరి పోవుచుండినవి. కోటలోని నాటకసమాజ మొక సంస్కృతపాఠశాలను స్థాపించి, మూఁడు నాల్గు మాసముల కాలము మాత్రము నడపి, కొనకుఁ బాఠశాలతోఁ దాను సహిత మస్తమించెను.

3. దేవతారాధనసభ—ఇది కోటలోని భజనసమాజము. ఈసాంఘికులు శా॥శ ౧౮౩౪ వ పరీధావి నామ సం॥ర చైత్ర శు ౯ కి సరియయిన, 1912 వ సం॥ రము మార్చినెల 27 వ తేదె మొదలుకొని, ఏప్రలు నెల ౫ వ తేది వఱకు, రామకోటి యుత్సవమును భూరిసంతర్పణలతో జరపిరి.

౪. భజనమందిరములు (పేట)—పేటలో రెండు భజనమందిరము లున్నవి. ఇందు ముఖ్యమయినది శ్రీరామమందిర భజనసభ. ఇది వైశ్యులకుఁ జెందినది. ఈసామాజకులు ప్రతి శనివారమును భజనతో గ్రామములోనికి వెళ్ళి బియ్యము ప్రోఁగుచేసి, దానిని సదావర్తుల కుపయోగించు చుందురు.

౫. అన్యోన్యసహకారసభ.—1907 వ సం॥రము జనవరి నెలలో నిది స్థాపింపఁ బడినది. ఇందలి సభికుల సంఖ్య 313. ఈసంఘమునుండి జనులకు రు 32402-12-0 ఋణముక్రింద నొసఁగఁ బడినది. ఇందు దొరతనమువారి పైకము వేయి రూపాయలును, సెంట్రలు బాంకు వారి ధనము వేయిరూపాయలును చేరి యున్నది. ఆదాయము 543 రూపాయలు.

౬. శ్రీక్రియాశక్తి యొడయరు సమాజము—1915 వ సం॥ రము డిశంబరు నెల 1 వ తేది పేటలో, పైసమాజము పేరఁ గొందఱు జనులు

౧ వ పటము.

శ్రీ క్రియాశక్తి యొడయరు సమాజము, పేట.



సంఘముగాఁజేరి యుపన్యసించుచు, కరపత్రములను చిన్నచిన్న గ్రంథములను ప్రచురించుచుఁ, పనిచేయుచుండిరి. ఈసమాజనామమునఁ బేటలో నొకచిన్నని యాంధ్రపుస్తకభాండాగారము సహితము స్థాపింపఁబడినది. దీనిస్థిరప్రతిష్ఠకుఁ దగిన ప్రయత్నములు జరుగుచున్నవి

౭. సంఘసేవాసమితి—ఈసమాజచారిత్రము నిట సంగ్రహముగ వ్యక్తీకరించుట యుక్తమని తోఁచినందున, 1919 వ సం॥రము అక్టోబరు నెల

౨౫ వ తేదీన జరగిన మహాజన సభా సందర్భమునందు, కార్యదర్శిగారాంగ్లమునఁ జదివిన విపుల చరిత్రమునుండి, ముఖ్యభాగము మాత్రము సంక్షేపముగ నిందు సమకూర్పఁబడుచున్నది.

అ. ఉద్దేశము—ఉపకారగ్రాహులుగ నుండి కీర్తిశేషులయిన శ్రీమాన్. టి. ఎన్. వేంకటస్వామి నాయఁడుగారి కలన నిది, 1917 వ సం॥రము మార్చి నెల 30 వ తేదీన నెలకొల్పఁబడినది. ధర్మవర భాగము నందలి కేవల హీనజాతులను - నిమ్నులను, ఉన్నతదశకుఁ దెచ్చుటకయి, సర్వవిధములఁ బ్రయత్నించుటయే యీ సంఘోద్దేశము.

ఆ. అధ్యక్షులు—సంఘ సంస్థాపకులగు శ్రీమాన్ టి. ఎన్. వేంకటస్వామి నాయఁడుగారే, ప్రథమమున సంఘాధ్యక్షులుగా నుండి 1917-11-20 వఱకు విడువని పూనికతోఁ బాటుపడిరి. అనివార్యకారణాంతరములచే నాయఁడుగారిచ్చటినుండి మార్పుఁ జెందు తరుణమున, దివాన్ బహాదరు టి రామరావుగారీస్థానము నలంకరించిరి. వీరు పనిచేసిన కాలపరిమితి, కొలఁది నెలలు మాత్రమే. అనంతరము 1918-2-14 న మ॥రా॥ శ్రీ ఎస్. రాఘవేంద్ర రావుగారు కార్యభారము వహించిరి.

ఇ కార్యదర్శులు—మ॥రా॥రా॥శ్రీ ఎఱ్ఱగుంట సంజీవరావుగారు పదునాఱు నెలలును, తరువాత శ్రీయుత ఎ. నారాయణస్వామి అయ్యరు గారు కొన్నిమాసములును, కార్యదర్శులుగ నుండిరి. ప్రకృతము ధర్మవరము తాలూకా తహశ్శీలుదారు మ॥రా॥రా॥శ్రీ ఇ. ఎన్. వేంకట పెరుమాళ్ నాయఁడు గారీపదవి గయికొని, పాటుపడుచున్నారు. ఈసమితికి కార్యనిర్వాహక సంఘ మొకటి 1917-12-4 న ముగ్గురి సభ్యులచే నేర్పడినది.

ఈ. సభ్యులు—1917 వ సం॥రము సెప్టెంబరు మాసాంత్యముతోఁ గడచిన మొదటి యాఱు నెలలలో, పట్టీయందుండిన సభ్యుల సంఖ్య 24. సభ్యుల వలని యాదాయము రు 41-8-0. ఆరోగ్యవిషయముగ జరగినసభలు 3. 1919వ సం॥రము జూలయి నెలచివరను, పట్టీలో నుండిన సభ్యులసంఖ్య 63. ఆదాయము రు. 343-14-0 లు. వ్యయము రు 72-0-2 లు. నిలువ రు 271-13-10 లు.

ఉ. విద్యావిషయము—సేవాసమితిమూలమున 1917-4-7 న మాదిగగూడెమునం దొకటియు, జూలయి 21 న పేటలో తొగటివారి కొకటియు, అక్టోబరు ౮-వ తేదీన కోటయందు గొల్లవారి యుపయోగార్థ మొకటియు, మొత్తమున మూఁడు రాత్రిపాఠశాలలు స్థాపింపబడెను. ఇందలి పంచముల రాత్రిపాఠశాల యాసంవత్సరముననే జూన్ నెలాంత్యమున, స్థానిక సంఘము వారి పాలనమునకుఁ జేర్పఁబడెను. పేటలోని బడి నిలిచిపోయినది. పంచములు తమ బాలకులకు సాంకేతికశిల్పకళ ముఖ్యమయి యున్న దనియు నట్టి విద్యయందు నిపుణుఁడయిన యుపాధ్యాయు నొక్కరుని నిందుల కేర్పఱచుట యవసరమనియు, సంఘమువారిని పాఠశాలా విచారణాధ్యక్షుని కోరియున్నారు.

ఊ. సేవ—రాత్రిపాఠశాలలను సందర్శించి, యందలి యుపాధ్యాయులతోఁ గలిసి, వారికి మంచియోచనలు చెప్పి, కార్యసాఫల్యమునకుఁ దోడుపడుటకయి, సంఘసభ్యులు పలుదెఱఁగులఁ బనిచేయుచున్నారు. వీరు పంచమవీథికిఁ బోయి, వారికి పరిమితత్వము వలని లాభమును త్రాగుడు వలని చెడుగులను దెలుపుచుఁ బాటుపడుచున్నారు. 1917 వ సంవత్సరము ఏప్రిలు మాసారంభమున నిచ్చట కలరా విజృంభించిన సందర్భమున, సేవాసమితివారు గ్రామమును కొన్నిభాగములుగా నేర్పఱచి, ప్రతిభాగము నొకరిద్దఱి సభ్యులవశమున నుంచిరి. ఆ యంటువ్యాధిని నివారించుట యందుఁ, దమకుఁగల యుత్సాహమునంతయును వెలిపఱచుచు, స్వేచ్ఛాపూర్వకముగ సేవకసభ్యులు సల్పిన సేవావిధానము, వర్ణనాతీతము.

ఋ. శుభ్రత—ఈ సంఘస్థాపనమునకుఁ బూర్వము, మాదిగగూడెము మిక్కిలి యనారోగ్యదశయం దుండెను. పంచమబాలురు వస్త్రవిహీనులయి మిక్కిలి యపరిశుభ్రముగ నుండిరి. సంఘాధ్యక్షులగు శ్రీమాన్ టి. ఎన్. వేంకటస్వామినాయఁడుగారీ లోపమును దొలఁగించుటకయి పాఠశాలకుఁ బోయెడి బాలికా బాలకులకు, స్వంతవ్యయముమీఁద గుడ్డలను దీసియిచ్చిరి

పంచమ బీదబాలుర యుడుపులకయి, గడచిన (1919) జూలయి మాసమున యథోచిత విరాళముల నొసంగిన సోదరజనుల నామము లీ దిగువ నుదాహరింపఁబడుచున్నవి.

మ॥రా॥శ్రీ,	యాడికి లక్ష్మీనారాయణరావు గారు	రు.	20-0-0
,,	జ్వాలాపురము రాఘవాచార్యులు	,,	10-0-0
,,	గోరకాటి చెన్నారెడ్డి	,,	14-0-0
,,	బి. చెన్నప్ప	,,	3-0-0
,,	సీరిపి ఆంజనేయులు	,,	12-0-0
,,	* మారనేని చిన్న వేంకటపతి	,,(దాదాపు)	125-0-0

ఈ విరాళ ధనములందు కొంతభాగము సంగ్రామ విజయ దినమున, గ్రామములోని యన్ని పాఠశాలల యందలి బీదవిద్యార్థుల యుడుపులకయి వినియోగింపఁబడెను. ఈ మొత్తమునం దింకను రు 36-6-3 నిలువయున్నది.

2వ జరుపఁబడవలసిన పనులు—పంచముల పురోభివృద్ధికై క్రింది విషయములలో సేవకసభ్యులు పాల్గొనుటకయి, సముచితముగ యోజింపఁబడినది. పంచమబాలురకును బాలికలకును భక్తి నీతివిషయముల గూర్చిన పాటలు నేర్పుట, కోలాటను పాటలతో జతపఱచుట, పురుషులలో పెద్దవారికి కోలాట నేర్పుట, అంగులకు వలయు పరికరములను సిద్ధపఱచుట, ఆఁడుపిల్లలకును పెద్దవారికిని గొబ్బి (చప్పట్లు చఱచుచు పాటలుపాడుచు నాడెడి యాట) నేర్పుట. గూడెమునందలి యిప్పటి పూరిగుడిసెల నొక్కొక్కటిగాఁ దీసివేయించి ఆరోగ్యపద్ధతిచొప్పున వీథుల నేర్పఱచి, క్రమ

---

* మ॥రా॥శ్రీ మారనేని చిన్నవేంకటపతిగారు సంగ్రామ విజయోత్సవ దినమున, నిరుపేదలకును కుంటి గ్రుడ్డి మున్నగు వికలాంగులకును, దాదాపు మూఁడు వేల యనాథజనులకు సంతర్పణ చేయించెడి కార్యభారము వహించి, యట్టి సత్పాత్రదానవిషయమునఁ దమ యుదారగుణమును సార్థకము నొందించిరి.

క్రమముగా మిద్దెలఁ గట్టించుట, వీథులను పరిశుభ్రపఱచుటకుఁ గావలసిన యేర్పాటులను జేయుట, త్రాగుడును దొలఁగించుట, త్రాగనివారి కుత్సాహము గల్పించుట, వ్యాపారవిషయమునను చేతిపనుల యభివృద్ధికిని దగిన సలహాల నొసంగుట, సేద్యము చేయఁజాలిన యుత్సాహవంతుల నేరి వారికి భూముల నిప్పించుట, నైతికవిషయములయందు శ్రద్ధవహించుట, పగటిబడులను రాత్రిపాఠశాలలను సందర్శించుట.

౮. దివ్యజ్ఞానసభ— శ్రీమాన్ ఇ. ఎన్. వేంకటపెరుమాళ్ నాయఁడు వారి ప్రోత్సాహమున, నీ సభ ప్రతిభానువారమునను పఠనమందిరమున సమావేశమయి, గ్రంథావలోకన మొనరించును.

౯. ధర్మనిధి—ఇది 1919 వ సంవత్సరము ఆగస్టు నెల 8-వ తేదీన స్థాపింపఁబడినది. సాంఘికులమూలమున నెల నెలకును ధనము ప్రోఁగుచేసి, దాని నితరులకు వడ్డికిచ్చుటయు, రాఁబడిని ధర్మకార్యములకు వినియోగించుటయు, నీసంఘమువారి యభిమతమైయున్నది. ఇందలి సభికులు 65. భాగములు 169. సభికులవలని వచ్చుబడి రు 318-0-0 లు ప్రభుత్వశాసనము ననుసరించి, యిది యింకను రిజష్టరు చేయింపఁబడలేదు.

౧౦. ఆదిమాంధ్రులు—వీరిపాళెము 'పెద్దగూడెము చిన్నగూడెము మాలపాళెము' అను మూఁడు వేర్వేఱు భాగములు గలది. 1918 వ సంవత్సరము సెప్టెంబరు మాసారంభమునకు పెద్దగూడెమున 85 ను, చిన్నగూడెమున 6ను, మాలపాళెమున 10 యు, మొత్తమున 101 నివాసగృహము లుండెను. వీరికి చరాస్తి రు 1900-0-0 లును, స్థిరాస్తి రు 1870-0-0 లును, చేరి రు 3770ల స్థితి యుండెను. అప్పు రు 470 లు. చరాస్తిలో గొడ్డు గోదలు, వెండి బంగారునగలు, ఇంటిపరికరములు, నేతసామానులు చేరినవి. స్థిరాస్తిలో నిండ్లు పొలములు చేరినవి. జనులు సేద్యమువలనను నేత మొదలైన చేతిపనులవలనను జీవించుచున్నారు. కొందఱు వీధికసవు చిమ్ముట, వెట్టి, చదువు చెప్పుట, మొదలగు నుద్యోగముల నందియున్నారు. కూలిపని చేయువారిలో

నొక్కొక్కరు దినమునకు రెండు మొదలు పదియణాలవఱకును సంపాదింపఁ శక్తిగలవా రున్నారు. ఇందొక బావియు, రెండు పాఠశాలలును, మూఁడు గుళ్లును ఉన్నవి. పాఠశాలలలో నొకటి పెద్దవారికి రాత్రులయం దుపకరించునది. దీనిఁగూర్చి యీవఱకే తెల్పియుంటిమి. మఱియొకటి పగటిపాఠశాల. ఇదియు స్థానికసంఘమువారికిఁ జెందినదేను. దీనిఁగూర్చి వేఱుగ వర్ణించుటకంటెను ఇటీవల బళ్ళారి మూఁడవ సర్కిల్ యిన్‌స్పెక్టర్ దొరవారు సందర్శించి వ్రాసిన యంశముల నిచ్చట సూచించుట మాత్రము యుక్త మని తోఁచుచున్నది.

'7-8-1919 నఁ దర్శింపఁబడినది. 60 మందికి వచ్చియున్నవారు 45 పాఠశాల వృద్ధిదశయందున్న దని వ్రాయుటకు సంతసించుచున్నాను. బాలురు విలక్షణముగను, పరిశుభ్రముగను నున్నారు. ఆరోగ్యపద్ధతి కనుకూలముగ బడికట్టడము నిర్మింపఁబడినది. మనోగణితమునను, భూగోళశాస్త్రమునను ప్రశ్నించిన యంశములకు, బాలురు తెలివిగల యుత్తరముల నిచ్చిరి. సుశిక్షితుఁడైన బడిపంతులు ప్రధానోపాధ్యాయపదవియం దుండెను. ధర్మవర సంఘసేవాసమితివారు, పంచముల నడుమ సల్పుచుండు నుత్తమ పరిశ్రమ విషయమునకయి, వారికి నేను నా సంతోషమును దెలియఁబఱచుచున్నాను.—ఎ. రామారావు.'

(True copy) Visited on 7 — 8 — 1919. Attendence 45/60. I am glad to note that the School is in a progressive condition the children are neat and clean and the School Building has been maintained in a sanitary condition. The Children give intelligent answers to questions in mental arethmetic and geography. There is a trained head master in charge. I Congratulate the social service league of Dharmavaram on the excellent work it has done among these panchamas'.

7—8—1919. (Sd.) A, RAMA ROW,
Ag. Inspector III C.

ఎనిమిదవ యధ్యాయము.

ఉపద్రవములు.

౧ క్షామభయము—ఇప్పటికి రమారమి యెనుబది సం॥ముల క్రిందటి (శా॥ శ ౧౭౬౧వ వికారి నామసంవత్సరమునందలి) కఱవును గూర్చి కాంబోలు, నీ ప్రాంతవాసులు వృద్ధులు విరివిగఁ జెప్పుకొనెడివారు. ఇది యొక సంవత్సరకాల క్షామము. తినుబండములు లేక జనులును, గడ్డిగాదము లేక పశ్వాదులును, నాశనము నొందెను. ఇదియే యెఱ్ఱ గాలి కఱవని ప్రసిద్ధినొందినది. గాలియు వానయు విస్తార మగుటచే, వాని యురవడికి పక్షిజాలము విశేషముగ నశించెను. కడచిన యాఱువదిసంవత్సరములలోపల సంభవించిన కఱవు లెనిమిది. వానిపట్టీ యీదిగువఁ జూపఁబడుచున్నది.

సంఖ్య	కఱవు సంభవించిన శా॥శక సంఖ్య.			సంవత్సర నామము.	దానికి సరియైన క్రీస్తుశక సంఖ్య.
౧	శాలివాహన	శకము	౧౭౮౧	రౌద్రి	1859—60
౨	,,	,,	౧౭౯౭	ధాతు	1875—76
౩	,,	,,	౧౮౦౮	వ్యయ	1886—87
౪	,,	,,	౧౮౧౩	ఖర	1891—92
౫	,,	,,	౧౮౧౮	దుర్ముఖి	1896—97
౬	,,	,,	౧౮౨౧	వికారి	18;9—900
౭	,,	,,	౧౮౩౩	విరోధికృతు	1911—12
౮	,,	,,	౧౮౪౦	కాళయుక్తి	1918—19

పైన సూచించిన కఱవుల యెనిమిదింటిలోను గణన కెక్కినవి మూఁడు. ఇందు ధాతు సంవత్సర క్షామము తక్కిన వానికంటె నతిదారుణ

మయినదని తెలియుచున్నది. దీని యొరవడి మూఁడేండ్ల వఱకు నుండినది. వికారి క్షామమునకంటె ధాతు సంవత్సరమునాఁటి కఱవు, బలీయ మైనదిగ నుండ నోపును. రెండు దినముల కొక పూఁట యయినఁ గడుపార నింత గంజి లభించుట దుస్తరము కాఁగా, బీద లనేకులు మలమల మాడిరఁట ! ఆఁకటి పెంపున కలబంద దుంపలను - చింత గింజలను - ఉడుకఁ బెట్టుకొని తిని పెక్కుండ్రు తమ యసువుల నిలుపుకొని రఁట! దేవదారు పత్రము వేల కొలఁది జనుల ప్రాణరక్షణమునకుఁ గారణ మయ్యెనఁట ! అప్పు డినుప దారులు లేనందునను - తినుబండము లొక చోటినుండి మఱియొక స్థలమునకుఁ గొనిపోవుటకుఁ దగిన యానుకూల్యములు బొత్తిగా లేక పోవుట చేతను - ఇట్టి దారుణోపద్రవములకుఁ గారణ మయి యుండును. దొర తనము వా రా కాలమున చాలవఱకు జనుల కష్టములను గమనించి రని తెలియుచున్నది.

కాళయుక్తి నామ సంవత్సరము నందలి క్షామము కూడ, మిక్కిలి యుపద్రవకర మయిన దనియే తలంప వలసి యున్నది. దీని యొరవడి సిద్ధార్థి సంవత్సరమునను హెచ్చి యుండెను. 1914 వ, సం॥రములోఁ బ్రారంభము నొందిన యైరోపా మహాయుద్ధము వలన, విదేశవస్తువుల దిగుమతి తగ్గిపోయెను. అచ్చటి మనసైనిక వర్గమునకు స్వదేశమందలి యాహార పదార్థము లెగుమతి చేయవలసి వచ్చెను. ఇందుచే నిచ్చటి ప్రతివస్తువును విలువయందు నాలుగయిదు రెట్లు హెచ్చెను. ఈ దేశమునుండి సామాన్య జనులు వేలకొలఁది కూలి పనుల కయి విదేశములకుఁ బంపఁబడుటచేతను, యువకు లనేకులు విషజ్వరమువలనఁ జనిపోవుటచేతను, వ్యవసాయ కార్యములు నడచుటకు వీలు లేక పోయెను. ఇందులకుఁ దోడుగా 1918 వ సం॥రమున, హిందూ దేశము నందంతటను నొకే విధముగా ననావృష్టి సంప్రాప్తమయ్యెను. పుట్లకొలఁది ధాన్యము నిలువ యుంచుకొనిన ధనికులు, తమ కొట్లనుండి వానిని వెలికిఁ దీయక దాఁచుకొనఁ జొచ్చిరి. కనుక రూపాయకు మూఁడుసేరుల వంతున నయిన బియ్యము

దొరకుట కష్ట మయ్యెను. బీదలకు జీవనము మిక్కిలి దుర్భరముగఁ దోఁచెను. ఇట్టి తరుణమున బర్మా దేశపు (రంగూను) బియ్యము, చాలవఱకు నిరుపేదలఁ గాపాడఁ గలిగెనని చెప్పవచ్చును.

౨ చోరభయము— ఈ ప్రదేశము సామంతరాజుల పాలనమునుండి తొలఁగి, బ్రిటీషు పాలకుల స్థిరభారము చక్కఁగా నెలకొనక దేశము జయించుకొనిన యాంగ్ల వర్తకులు, పాలనాది సౌకర్యములఁగూర్చి బాగుగా యోచించుటకు వీలు గాక యుండిన సందర్భమున, దుండగీండ్రు 'ప్రాచీనరక్షకభటులను' లక్ష్యము సేయని యంత కాలము, నచ్చటచ్చట దోపిడికాండ్ర భీతి విస్తారముగా నుండెను; కాని క్రమక్రమముగా నిది తగ్గి సర్వవిధము లయిన సౌకర్యములు నెలకొనిన యనంతరము, బ్రిటీషు పాలనము జనుల సౌఖ్యమునకు మిక్కిలి కారణ మయ్యెను.

3. వ్యాధిభయము— ఈ గ్రామమున తఱచుగా పొడచూపుచుండిన కలరా వ్యాధి, నీటి గొట్టముల పద్ధతి వాడుకకు వచ్చిన యనంతరము, కొంతవఱకు నివారింపఁబడిన దనుట వింత కాదు. ప్లేగు సహిత మొక్కొక సమయమునఁ దలచూపినను దానివలని ప్రమాదము తక్కువ. 1918 వ సం॥రము ప్రపంచమునం దంతటను వ్యాపించి యుండిన 'ఇన్ఫ్లుయంజా' యనఁబడు విషజ్వరము, ఇచ్చటను విజృంభించి, యువకులలోఁ బెక్కండ్ర వినాశమునకుఁ గారణ మయ్యెను.

౪. కలహ భయము— శ్రీ నగరేశ్వరీ ఆలయ విషయమున ధర్మకర్తలలోఁ గొందఱకు వైషమ్యభావము కలుగుటచేత, వైశ్యులు పెద్ద గుంపువారనియుఁ జిన్నగుంపు వారనియు రెండు కక్షలుగాఁ జీలిపోయిరి. ఈ యిరుప్రక్కల వారిలోను మొలచిన విరస భావము, లోలోన విరోధమును హెచ్చించి, యిప్పటికి దాదాపు పది సంవత్సరములకుఁ బూర్వమే వాగ్వాదమునకును మల్ల యుద్ధములకును - మూల మయియుండెను. ఇందువలన నంగళ్ళవాడలో తేరుపీథిని, 1917వ సంవత్సరము మార్చినెల 24, 25, 26 తేదీలలో

నొకనాఁటి రాత్రియంతయు, వీరికి రాళ్ళపోరాటము తటస్థించియుండెననియు, మఱునాఁ డనంతపురము నుండి వచ్చిన రిజర్వు పోలీసు సహాయమువలన, నాయలజడినివారింపఁబడెననియుఁ జెన్నపురిలోనుండఁగా మాకుఁదెలియవచ్చెను. ఇట్లిరువైపుల వారును బెక్కు విషయములలోఁ బోట్లాడి, న్యాయస్థలముల కెక్కి, చింత గింజలవలె రూపాయలఁ జిందివైచిరి. ఇందువలన వీరి యార్థిక మానసిక శక్తులు దుర్బలము లగుటయు గాక, గ్రామ రక్షకును - గ్రమ క్షకును - గొంతవఱకుఁ జలనము పొడచూపినది. గ్రామములోని తగ్గు జాతులవారిలోఁ గొంద ఱిది కారణముగాఁ గక్షలలోఁ జేరి, నాయకులను మఱింత ప్రేరేచి, వారినుండి డబ్బులాగుకొని, విరివిగఁ ద్రాగి, స్వేచ్ఛగా నల్లరులు చేయఁదొడఁగిరి. చివరకీ కలహామువలనఁ గలిగిన ఫలము, తగ్గుజాతులలో త్రాగుడు వృద్ధి నొందుటయే.

ఈ గ్రామము పెనుగొండ మండల భాగమునకుఁ జెందియుండిన సందర్భమున 1885 వ సంవత్సరము, మొహరమును విజయదశమియు నొకే పర్యాయము తటస్థించి యుండెను. ఆ సమయమున మేళ తాళములఁ గూర్చియు-ఉత్సవాదుల గుఱించియు - హిందూ మహమ్మదీయులకు గొప్ప కలహము సంభవించెను ; కాని యప్పుడు క్రొత్త పద్ధతు లేవియు నేర్పడక, ప్రాచీన ధర్మముల చొప్పుననే కార్యసంవిధానము నడచినది. 1898 వ సం॥రము మే నెలయందును, రథోత్సవము మొహరము నొకే పర్యాయము తటస్థించెను. అప్పుడు సహితము హిందూ మహమ్మదీయులు చెలరేఁగియుండిరి. అట్టి తరుణమున పెనుగొండ హెడ్ అసిస్టాంటు కలెక్టరు, పీర్ల పండుగ యుండినను హిందువులు వ యుత్సవముల జరపుకొనవచ్చునని తీర్మానించి, తాను తన పరివారముతో నిచ్చటనే యుండి, వానిని సక్రమముగ నడపినట్లు తెలియుచున్నది. 1917 వ సంవత్సరమునఁ గూడ నిట్టి విషయమయిన పోరాటమే పుట్టెను.

“హిందువులు మహమ్మదీయ దేవతలయెదుట మేళ తాళములతో వెళ్ళగూడదు. భజనలు చేయరాదు. ఉత్సవములు జరుపకూడదు. ఈ పనులు

మా దేవతలకును - ప్రార్థనలకును - మిక్కిలి యడ్డంకిగా నున్నవి” అను నది మహమ్మదీయుల వాదము.

“భజనమందిరములు బజారులోనే యున్నవి. మందిరములలోఁ గూరుచుండి భజన చేయుటయే బహుకాలమునుండి వాడుకగానున్నది. ఇప్పు డీ కారణమున నట్టి వాడుకను మానుపఁజాలము. ఇంతియగాక భజన మందిరములు పీర్లచావడుల కెదురుగాఁగాని, మహమ్మదీయ ప్రార్థనాలయములకు సమీపమునఁగాని లేవు. కనుక మాభజన మహమ్మదీయుల కెంత మాత్రము నాటంకముగా నుండ నేరదు. అవసరములగు శుభకార్యములను - ఉత్సవములను - జేయక తీరదు. మా యుత్సవములఁ జూచుట వారిదేవతల కవమానముగా నుండెనేని, యా సమయమున మహమ్మదీయులు వారి చావడులలోఁ గొంతసేపు తెర కట్టుకొనుట, సులభము.” ఇది హిందువుల వాదము.

ఇట్టి సందర్భముననే మండలాధిపతిగా నుండిన మహమ్మదీయ సోదరుఁడు, మొహరము దినములయందు మహమ్మదీయ చావడుల కేఁబది గజముల దూరములో, హిందువులు భాజా భజన్త్రీలు ప్రయోగించ కూడ దని యుత్తరువు చేసినట్లు, గ్రామమునందు వదంతి పుట్టెను. మహమ్మదీయులింకను చెలరేఁగిరి. ఈ గ్రామమున ముఖ్య వీధియం దేఁబదిగజముల కొకటి చొప్పునఁ బొడవునను మసీదులుండుటచే, నిది హిందువుల యుత్సవములకు మిక్కిలి భంగకారణముగా నున్న దనియు, హిందువు లనుకొనఁజొచ్చిరి.

క్రమక్రమముగ నీ పోరాటము హెచ్చి, యిరు కక్షుల వారిలోను విస్తారముగు నుద్రేకము కలుగఁజేసెను. మహమ్మదీయులకుఁ గుండల నీయమని కుమ్మరులును - క్షౌరము చేయమని క్షౌరకులును - వెచ్చముల నీయమని కోమటులును - బట్ట లుతుకుటలేదని చాకలి వాండ్రును - ఎదురు తిరిగిరి. ఈ కలవరము నాపుటకయి యధికారు లందఱును ప్రయత్నించిరి. ఇట్టి సందర్భమున దుర్గాష్టమి నాఁ డొక హిందూసోదరుఁడు, గొఱ్ఱెపోతు నొకటిని దుర్గకు బలిచేసి, యూరేగమును బట్టించుకొనిపోయెను. ఇది

చూచి మహమ్మదీయసోదరులు । మా దేవతలకు మిక్కిలి యవమానము కలిగిన దని గోలపెట్టుచు, చావళ్ళు మూయించి వేడుకల నాపిరి. ఇట్టి యల్లరులచేత పదిదినములును, మిక్కిలి యాందోళన పూరితములుగ నుండెను.

మహమ్మదీయ మసీదు నొద్ద హిందువులును, హిందూదేవాలయముల యెదుట మహమ్మదీయులును, మేళ తాళములతో వెళ్ళకుండుట యుక్తమనియు - నట్లు జరగించవలయు ననియు - మహమ్మదీయులు మండల న్యాయాధిపతికి విన్నపము చేసికొనిరి. అది 1918 వ, సం॥రమున విచారణ జరగినది. 1919 వ సం॥రము జనవరి నెల 10 వ తేదీన మండల న్యాయాధ్యక్షుఁడు క్రింది * యుత్తరువు నొసంగెను. ‘ హిందువుల మత-లౌకిక సంబంధములగు నుత్సవములు, మసీదు ముందఱ ప్రాచీన కాలము నుండియు సర్వవేళల వాద్య సహితముగా వెళ్ళు చుండె నను విషయము, ధర్మవర వాసు లగు మహమ్మదీయు లామోదించు చున్నారు. ఈ పురాతనపద్ధతికే గౌరవ మీయవలసి యున్నందున, మహమ్మదీయుల మనవి యనుసరింపఁ బడఁజాలదు.’

From M. R. Ry.

Rao Bahadur T. Raghavaih Pantulu Garu, B.A,

The Dharmavaram Muhammadans admit that all Hindu procission, whether religions or lay, have been passing by the Mosque with Music at all hours from time immemorial. This immemorial Custom must be respected. The request of the Muhammadan's petition connct therefore be complied with.

(Sd.) H. E. L. D. SENA,
for District Magestrate.

౫. ఊరజాతర—ఇది “గ్రామజాతర” యనఁబడెడి యొకానొక క్రూరమయిన వేడుక. సర్వసాధారణముగా నన్ని గ్రామములయం దంతటను వలె నీపురమునఁ గూడ విషమ సంఖ్యగల సంవత్సరములలో నిది యొక దినము మాత్రము జరగును. నాగరకత దేశీయులతోడి సంపర్కము హెచ్చు

టచేత, జనులలో యుక్తాయుక్త వివేచన పరిజ్ఞానము! నెలకొనుట కానకూల్య మయిన యీ కాలమునఁ గూడ, నిట్టి యపవిత్ర కార్యములు రూపుమాయ కుండుట చిత్రమె. అల్పమై - నిర్జీవమై - మనుష్యకల్పితమైన యొక మట్టి బొమ్మ యెదుట, మానవుఁ డమూల్యమై - నిరపాయకరమై - దైవకృతమైన తోడి జీవ సంతతిని మిగుల లాఘవముగఁ జీల్చి, నెత్తుటి వఱదలఁ గల్పించుటయందుఁ గూడ, మంచి తెలివి గర్భితమయి యున్నదని భావించువారు కొందఱు. పామరుల మూఢ విశ్వాస మిట్లుండఁగా నున్నత వర్గమునకుఁ జెందిన సోదరులు సహిత మీ నీచకర్మలకుఁ బ్రోత్సాహమిచ్చుచుఁ దాము నిట్టి విషయములలోఁ బాల్గొనుచుండుట చాల విచారకరము.

1919 వ సం॥రము జనవరి నెల 7వ తేది మంగళవారమున నీ గ్రామమునం దీజాతర జరుపవలసినట్లు జనులు సంకల్పించుకొను చుండిరి. అది చూచి తెలివిపరు లొకరిద్దఱు తమకు చనువున్న వారితో, నిట్టి భయంకర మయిన పండుగల నిఁక ముందు చాలించుట యవసరమనియు, నీపనులు హిందూ మత మహాగౌరవమునకును నీతికిని మిక్కిలి హేళనముగా నున్నవనియు, విన్నవించుకొనిరి. ఆమాటల నెవరు వినిరి? తాత తండ్రుల కాలమునుండి వచ్చుచుండెడి యీ వాడుకను వదలకూడ దని యున్నత వర్గమునకుఁ జెందిన పురుషులు సెలవిచ్చిరి. ఇంటికిని పంటకును పెంపుగూర్చెడి యీ మహాపర్వ మవశ్యముగ జరుపఁబడ వలెనని తరువాతివారు శాసించిరి. లోలోన గ్రామాధికారి ప్రబలప్రయత్నము సలుపుచుండెను. దీని కడ్డుపడు వారిని మిక్కిలి నీచముగ నవమానించెద మని ప్రముఖులు బీరము లాడఁ జొచ్చిరి. జాతర జరుగనిచో పంటలే పండవనియు గ్రామము తప్పక నాశనము నొందుననియు తక్కినవారు భ్రమించిరి. ఇట్లు గ్రామమంతయు నొక్కపలుకుగా నుత్సవము చేసితీరవలయు ననుచుండఁగా, నిది కూడదను వారిమాట లెవరి చెవిని దూరగలవు? వారి హితబోధ యెవరి మనస్సున కెక్కఁగలదు?

గ్రామమున వ్యాప్తి నొందుచుండిన ప్లేగు బాధ్య మప్పుడప్పుడే యుపశమించు చుండెను. చుట్టుప్రక్కల గల పల్లెలయందు కలరా మొల కెత్తుచుండెను. కనుక నిట్టియెడ జాతర జరపుట సమంజసము కాదని యొక రిద్దఱు 1918-12-21 వ తేదిని మండలాధిపతిగారికి నుపమండలాధిపతిగారికి, క్రింది యంశములు గల విజ్ఞప్తిని బంపిరి.

ధర్మవరమునఁ గోటలో మహామారి యున్నదనుటకుఁ దార్కాణముగా నెలుకలు పడుచుండుటయె గాక, గడ్డలుకట్టి జ్వరముతగిలి జనులు సహితము చనిపోవుచున్నారు. ఇది యిట్లుండగా మాయూరివారు కొందఱు రాగల జనవరినెల మొదటివారమున నూర జాతరచేయుటకై నిశ్చయించుకొని యున్నారు. ఇది మిక్కిలి కూడనిపని. ఈ జాతరకాలమున గ్రామవాసుల బంధువులు పెక్కుచోట్లనుండి వచ్చి మిక్కుటముగ నిచ్చటఁ జేరుటయు — గొఱ్ఱెలు, కోళ్లు, పొట్టేళ్లు, పోతులు, విరివిగ హత్యగావింపఁ బడుటయుఁ దటస్థించును. పోతరాజని పిలువఁబడు మనుష్యుఁ డొకఁడు, ప్రత్యక్షరాక్షసునివలె నొక మేఁకను బలవంతముగఁ గఱచి, దాని కండరములను భయంకరముగఁ బెఱికి చిత్రవధ గావించును. నెత్తురుపాఱి నేల తడిసి పోవుటవలనను, తదితర కళ్మలపదార్థములు నీళ్లలో కడుగుటచేతను, మిక్కిలి జుగుప్సాకరమై గాలియు నీళ్లును విస్తారముగఁ జెడి, మితిమీఱిన యనారోగ్యమునకుఁ గారణ మగును. జాతరసమయమున నానాశివాంత్రము వినఁదగని మాటలు వెలువఱచుటచేతను బూతుపాటలు పాడుటచేతను చూచినవారి నెల్ల తిట్టుటచేతను నీతికి మిక్కిలి విరుద్ధ మగును. మాదిగవాఁ డంగమలతో ననఁగా దిగంబరత్వమున ముఖ్యవీథులలో బహిరంగముగ నూరేఁగుటయు, నోటికివచ్చినరీతి బండబూతులు తిట్టుటయు, స్వహస్తమున మూత్రము కార్చుకొని వేడుకఁజూచెడు స్త్రీపురుషులమీఁదఁ జల్లుచు పోవుటయు, మిగుల లజ్జాకరము. నీతి కిది చాల విరుద్ధమగుటయగాక, జనులు మృతజంతువుల ఎముకలను మలాదికములను నిండ్లప్రక్కలోను జలాశయములయందును దిగవిడుచుకతన నీళ్లు చెడిపోవుట, శవమాంసఖండముల నారఁబెట్టుచుండుటచే వానినుండి కొన్నివారములు దుర్గంధము వెలువడుచుండుట, ప్రకృతవ్యాధి వృద్ధినొందుటకుఁ గారణము మాత్రమే గాక - కలరాజాడ్యమును క్రొత్తగాఁబుట్టి, వానిపురుగులు వేఁడుక చూడవచ్చిన జనులవలన విత్తనపుగంపలవలె పలుచోట్లకుఁ గొనిపోబడుటయు పోయినచోట్లలో నెల్ల రోగములు నెలకొని వేలకొలఁది ప్రాణనష్టములకుఁ గారణము లగుటయు సందర్భించును; కావున దయావంతులును జనకసదృశులును నగు తమకు నివేదించుకొనుచున్నారము. అవి నీతికరమైనట్టియు, హేయకరమైనట్టియు, నవమానకరమైనట్టియు, చాల

నీచకరమైనట్టియు, మిక్కిలి హింసాకరమైనట్టియు, ముఖ్యముగా ననారోగ్యకరమైనట్టియు, నీ క్రూరకార్యమును జరుపక వదలిపెట్టునట్లు వెంటనే యాజ్ఞాపింపఁ దమ మహాకృపను మిక్కిలి యర్థించుచున్నారము.

ఈ విన్నప మందుటకుఁ బూర్వమే మీఁది యుద్యోగీయు లిద్దఱును సెలవుమీఁద వెళ్లి యుండి, జనవరి నెల 3-4 తేదీలవఱకును రాఁజాలక పోయిరి; కావున నిందు విషయమై తీవ్రచర్య జరుపఁబడవలసిన కాలము తప్పిపోయెను. ఈ లోపల గ్రామాధికారి జాతర జరుప నిశ్చయించితి మని చాటెను. ఊరివా రత్యంతకుతూహలముతో పదార్థములను సిద్ధపఱచుకొని బందుగులను రప్పించుకొనిరి. జనవరి నెల 4-5 తేదీలలో, సహాయ మండల దండ విధాయి యీవిషయమై చర్య జరపి, జాతర నిలుపవలసిన దని యుత్తరువు చేసెను. తరువాత బ్రాహ్మణేతరవర్గము నందలి పెద్ద లందఱును మండల దండ విధాయి యొద్దకుఁ బోయి, పలుదెఱఁగుల మొఱ్ఱ పెట్టుకొనిరి. ఉత్సవ దినము మఱునాఁడే యగుటచేతను, ఇందుల కయి పెక్కుచోట్లనుండి జనులు విరివిగ వచ్చి చేరియుండుటయుఁ దెలిసి, మండల దండ విధాయి విధిలేక యుత్తరు విచ్చినను, జాతెరయందు పెక్కుమార్పులను మాత్రము చేయకపోలేదు. పెద్దల కీ యుత్తరువు తృప్తికరముగ లేక పోయినను, పంతము నిగ్గిన దను సంతోషము మాత్ర కలుగక పోలేదు.

జాతర సమయమున జనులు విచ్చలవిడిగ వెచ్చపెట్టిరి. పాపము నోరెఱుఁగని సాధుజంతువులపై వారు తమ పంతముఁ దీర్చికొనిరి. వారు లీ ప్రయత్నమున నిమగ్నులై యుండుటచేత పొలములకుఁ బంట లెక్కింపవలసిన తటి మీఱిపోయెను. చాయు పోయినను విత్తక తీరలేదు. అందుమీఁద నకాల వర్షము. పైరులకు నక్కతెవులు. పొలముమీఁద గింజలు లేకపోయినను కసవు మాత్రము మిగిలెను. ఉన్న దంతయు నూరిజాతరలో వెచ్చపెట్టుకొనిన పేదలు పంటల కెదురు చూచుట సహజయేకదా? ముందే కూడు గుడ్డలకుఁ గఱవు. అందులో పంటలు పాడు. ఈ కారణములవలన జనులు మఱింత నలిగిపోయిరి. ఊరిజాతర విషయమై తేలిన పరమార్థ మిదియే.

ధర్మవరగ్రామ చరిత్రము

తొమ్మిదవ యధ్యాయము.


రాజ్యాంగము.

౧. కార్య స్థానములు—ఇచ్చట పుర పారిశుద్ధ్య కార్య స్థానము, ఉచిత వైద్యశాల, లేఖావాహన కార్యస్థానము, గ్రామాధికారుల కార్య స్థానము, రక్షకభటుల నిలయము, విద్యావిచారణాధికారి కార్యస్థానము, శాఖోపమండల కార్యస్థానము, ఉపమండల కార్యస్థానము, ఉత్తమ న్యాయస్థానము (Magtstrate Office), ప్రత్యేక ప్రథమ వర్గ న్యాయ స్థానము (Special first class magtstrate office) ఉన్నవి.

౨. పురపారిశుద్ధ్యసంఘము.—ఇది 1880 వ సంవత్సరమున స్థాపింపఁబడినది. 1882 వ ఏఁట నుండిన నివాసగృహముల సంఖ్య 1370. నాఁటి యాదాయము 810 రూ॥ లు. ఇంతవఱకు సభ్యత్వులుగా నుండినవారిరువదిమంది. ఇం దధికార వర్గమునకుఁ జెందినవారు పదునలువురు. అనధికారు లార్వురు నేఁటి (1919 వ సం॥రము) నివాసగృహముల సంఖ్య 2158. రాబడి 8740 రూ॥ లు. గృహముల సంఖ్య వృద్ధియైనది. అధ్యక్షు లెందఱో మాఱిరి. పన్నులు సహిత మినుమడించినవి. ఆదాయవృద్ధికి లేశమైనను కొఱంతలేదు. ఇన్ని యభివృద్ధు లుండియు, గ్రామ పారిశుద్ధ్య విషయ మొక్కటి మాత్రము, మిక్కిలి హీన దశయం దుండుట చాల సంతాపకరము.

ఇందలి రాబడియంతయు జలయంత్రాభివృద్ధికే సరిపోవునని సంఘమువా రనుచున్నారు. రెండువేలకుఁ బైని గృహసంఖ్యయు, రమారమి ఎనిమిదివేల జనసంఖ్యయుఁ గల, ఈ గ్రామమునకు పది పదునైదు నీటిగొట్టము లుండినంత మాత్రమునఁ జాలదు. ఈ గొట్టముల సంఖ్య వృద్ధిచేయు విషయమును గూర్చియు - గ్రామపారిశుద్ధ్య విషయమును గుఱించియు - సంఘము వారును స్థానిక ప్రభుత్వమువారును యోజించి, చక్కని యేర్పాటుల నొనరించుట యవసరము.

3. గ్రామాధికారులు.—గ్రామ నిర్మాణ కాలము నాఁటి గ్రామాధికారులు పోకనాఁటి ఓబిరెడ్డి కుమారుఁడు నాగిరెడ్డిగారును మాదనపల్లె



౯ వ పటము: శాఖోపమండల కార్యస్థానమును ధర్మవరగ్రామమును.

కొడిద కాఁపు నాగిరెడ్డి కుమారుఁడు కృష్ణారెడ్డిగారును. నేఁటికి ముప్పది సంవత్సరముల క్రిందటివఱకు నీ వంశీయులే ధర్మవర గ్రామాధికారులుగా నుండిరి. ఇప్పటి గ్రామాధికారి దేశాయి శ్యామరావుగారు.

౮. శాఖోపమండల కార్యస్థానము.—ధర్మవర మీ పేరుగల శాఖోపమండలమున (తాలూకా)కు బహుకాలమునుండి ముఖ్యపట్టణముగా నున్నది. వెనుకటి దినములలో నీ గ్రామమున నుండిన కార్యస్థానము నేలసమమయినది. ఇటీవల నిది యీ యూరికిఁ బశ్చిమభాగమునఁ గట్టఁబడినది. ఈకట్టడ మిందలి తొమ్మిదవ పటమునఁ జూపఁబడినది. దానియందుఁ జెట్లమలుగునఁ గొలఁదిగఁ గానిపించెడు భాగమే ధర్మవర గ్రామము. ప్రకృత మిందలితహశ్శీలుదారు ఇ. ఎన్. వేంకట పెరుమాళ్ నాయఁడుగారు. వీరిదివఱకే పదునైదు సంవత్సరముల క్రిందట నిచ్చట, జనహితకారు లయి కృషి సల్పియుండిరి. దీనులయెడ కరుణ వీరికి భూషణప్రాయము. నిమ్నజాత్యుద్ధరణ విషయమున వీరికిఁ గల పట్టుదల నిరుపమానము.

౯. ఉపమండల కార్యస్థానము.— 1910 వ సం॥ రమున ధర్మవర మొక యుపమండలముగా నేర్పఱుపఁబడినది. ఆ సంవత్సరముననే అక్టోబరు నెలయం దిచ్చట నొక యుపమండల కార్యస్థానము నెలకొల్పఁబడినది.

(క) టి. సుబ్బరాయలయ్యగారు

1910 వ సం॥ రము మొదలుకొని 1914 వఱకు.

వీరి వాసస్థానము చెన్నపురి. ధర్మవరమునకు వచ్చిన మొట్ట మొదటి యుపకరగ్రాహులు వీరే. 1910 వ సం॥రము అక్టోబరు నెల 1 వ తేదీన వీరీపదవి నలంకరించిరి. ధర్మవరోపమండల విభాగ ప్రారంభ సమయమున కదిరి తాలూకాయందు బందిపోటు నేరములును, గొప్పగొప్ప కన్నపు దొంగతనములును నరహత్యలును మిక్కుటముగ జరగుచుండినవి. దొంగసాత్తులను గొని యనేకులు దొంగతనములకు మిక్కిలి యాస్పద మిచ్చుటయు తటస్థించియుండినది. అట్టి యపచారములఁ దొలఁగించుటకయి వీరు మిక్కిలి పరిశ్రమించి, దుండగులకుఁ దగిన శిక్ష విధించిరి. దొంగతనమే ముఖ్యజీవికగాఁ గల దుర్మార్గులు పెక్కుండ్రు, వీరి విచక్షణబుద్ధి వలన, నీమండల భాగము నుండి పరారి చిత్తగించుటయు సంభవించినది. వీరికాలముననే 1913 వ

సం॥రమున నీటి గొట్టముల విషయమయిన ప్రస్తావమున కాస్పదము గలిగినది. కాలిలో కురుపు లేచి అనంతపురమున 1914 వ సం॥ రమున వీరు గతించిరి.

(చ) టి. ఎన్. వేంకటస్వామి నాయఁడుగారు.



౧౧ వ పటము.
శ్రీమానులయిన టి. ఎన్. వేంకటస్వామి నాయఁడుగారు

క్రీ. శ. 1914 మొదలుకొని 1917 వఱకు.

వీరి వాసస్థానము తంజావూరు. 1914 వ, సం॥రము నవంబరు నెల యందు వీ రీపనిలోఁ బ్రవేశించిరి. నీటిగొట్టముల విషయము పూర్తిగాఁ బ్రశం

నకువచ్చి, వీరికాలముననే నిశ్చయింపఁబడి, ఫలరూపము దాల్చెను. మిత భాషణము-దీనజనులయం దుత్తమకరుణ-నిష్పక్షపాతబుద్ధి-న్యాయధీరత మున్నగునవి, నాయఁడుగారి సహజగుణము లయి యుండెను. పౌరులలో కొందఱు కక్షలు పూని చిన్నచిన్న పోరాటములు సలుపుచు, నంత్యటితోఁదనియక ఘాతుకకృత్యములకు సహితముపూని, యందులకుఁ దగిన సాహసవంతు లిచట లేనందున, నట్టివారి నితరస్థలములనుండి రప్పింపఁ జొచ్చిరి. ఆ సందర్భమున శ్రీ వేంకటస్వామి నాయఁడుగారు, కక్షిదారులలోఁ బ్రముఖుల నుండి పూచీలఁ దీసికొనియుఁ, దగినశిక్షల విధించియుఁ, గలహాంకురముల రూపుమాపిరి. వీ రిచ్చట సంఘసేవాసమితిని స్థాపించి, యందుమూలమున మిక్కిలి పాటుపడి, దిక్కుమాలి తిరుగు చుండిన దీనజనులను బైకిఁ దెచ్చుయత్నముల, సిరివిగ నాచరణరూపమునఁ జూపిరి. కలరా మున్నగు వ్యాధు లిచ్చట ప్రబలియున్న తఱి, దిట్టతనమున వాని నెదుర్కొని జనులకు నాయఁడుగారు సల్పిన సేవ, యెప్పటికిని మఱవఁ దగనిది. అన్నివేళల జనహితమునే కోరుచు, నందులకు వీరు సర్వవిధములఁ గృషి సల్పిరి. వీ రిచటినుండి మార్పు జెందిన సమయమున, పురవాసు లందఱును వీరి కృతజ్ఞతను మిక్కిలి స్మరించి, వీరి యెడఁబాటునకయి చాల వగచిరి. కడపమండలమునందలి రాజంపేట యందు, విషజ్వరమువలన 1918 వ సం॥ రమున వీరు కీర్తిశేషు లయిరి.

(ట) ఎస్. రాఘవేంద్రరావుగారు.

క్రీ. శ. 1917 వ. మొదలుకొని 1919 వఱకు.

వీరి స్థలము కడలూరు. 1917 వ సం॥రము నవంబరునెల 22వ తేదీని వీ రీపదవిని స్వీకరించిరి. ఇచ్చటి స్థానికపాఠశాల నుచ్చస్థితికిఁ దెచ్చుటకు, వీ రెక్కువ శ్రద్ధ పూని యుండిరి. ఆహారపదార్థముల వెలలు వృద్ధియై బీద సాదలకు జీవికయే దుర్భరము కాఁగా, ధర్మవర మండల భాగమునందందు (1918 వ యేట) లూటీలు జరపు ప్రయత్నములు ప్రబలఁ జొచ్చెను. అట్టి తఱి వీరు బీదల యాఁకలి నాపుటకుఁ దగిన రీతినిఁ బాటుపడిరి.

(త) సి. చలపతి పంతులు గారు.

క్రీ. శ. 1919 వ సం॥ రము.

ఎస్. రాఘవేంద్రరావుగా రిచ్చటినుండి యనంతపురమునకు మార్పు జెందు తరుణమున, 1919 వ సం॥ రము అక్టోబరు నెల 18 వ తేదీన వీరు పనిలోఁ బ్రవేశించిరి. ప్రకృతము నిమ్న జాతి సంఘ సేవాసమితి కధ్యక్షులుగ నుండి పాటుపడుచున్నారు. ఆంధ్రు లగుటచేఁ దెనుఁగున వీరికిఁ జక్కని పాండితి గలదు: సంస్కృతమున సహితము కొంతవఱకుఁ గృషి సల్పి యున్నారు; మఱియు వీరు వేదాంత విచార తత్పరులు కూడను.

౬ ఉత్తమ న్యాయస్థానము—ఇది ప్రత్యేక ప్రథమవర్గ న్యాయస్థానముతోఁ గూడ 1915 వ సం॥రము జూలయి నెలయందు సంస్థాపింపఁబడినది. అనంతపురము-బళ్ళారి- కడప- చిత్తూరు- మున్నగుచోట్ల నుపకర్ర్గాహులుగా నుండి, మొక్కవోని ధైర్యముతోను స్థిరవిశ్వాసముతోడను బని చేసి సత్కీర్తి గడించి, ప్రకృతము విశ్రాంతివేతనము నందికొనుచుండు ధర్మవరవాస్తవ్యు లగు దివాను బహదూరు టి. రామారావుగారు, ప్రత్యేక ప్రథమవర్గ దండవిధాయి (Special first class magestrate) గాను, ఉత్తమ దండవిధాయి (Bench Magtstrate) గాను, పని చేయుచున్నారు. న్యాయవిచక్షణయందు వీరికిఁగల సూక్ష్మగుణ మనుపమానమైనది. స్వధర్మమును నెఱవేర్చుటలో వీరు పరుల పొగడికలనుగాని తెగడికలనుగాని యెంతమాత్రమును సరకుసేయని ధీరులు. నిగర్వము వీరి గుణరత్నములలో నొకటి. ఒకానొక యాధునికకవి వీరిని గూర్చి యిట్లు నుడివి యున్నాఁడు.

సీ॥ "ధర్మవరంబునఁ దనరు జనంబులఁ । గార్యకౌశలమునఁ గడఁకఁ గూర్చు
వృత్తుల వారిని విద్యాధికులతోడఁ । జేరుచు యత్నముల్ సేయుఁబూను
నిమ్నజాతులవారు నెఱి నొందఁగా । బోధ సలుపును సద్గుణసమత వెలసి
న్యాయధీరతఁబూని న్యాయపాలనమునఁ । బురజనముల కెల్లఁ బ్రోదివెట్టు



౧౧ వ పటము.
దివానుబహదూరు శ్రీ. రామరావుగారు

తే॥ గీ॥ నట్టి తుంపర్తి రామరా యార్యవరుఁడు
వితరణాఢ్యత విఖ్యాతి వెలయఁ గాంచి
రాజ్యతంత్రంబుల నెఱింగి పూజ్యుఁ డగుచు
వెలసె-వెలయుచు నున్నాఁడు-వెలయఁగలఁడు.

పదియవ యధ్యాయము.

ప్రసిద్ధపురుషులు

౧ కోడేకొండ్ల పెద్దయాచార్యులుగారు — వీరు శ్రీవైష్ణవబ్రాహ్మణులు. వీరి పట్టిక పేరు శ్రీనివాసాచార్యులు. సంస్కృతమున గొప్పపండితులు. ఇప్పటికి దాదాపు 150 సంవత్సరముల క్రిందట, కడప న్యాయస్థానమునఁ బ్రధానలేఖకులుగా నుండి, సత్కీర్తి నందినవారు. వీరి తమ్ములు చిన్నయాచార్యులు. భగవశాస్త్రకోవిదులు. ఈ వంశస్థు లిప్పటికి నున్నారు.

౨ వైద్యము కృష్ణమాచార్యులుగారు — వీరును శ్రీవైష్ణవతెగకుఁ జెందినవారే. సంస్కృతవిద్వాంసులు. ఆయుర్వేదవైద్యమున సహితము వీరి కెక్కువ యనుభవ ముండెను. వీరితమ్ములు దీక్షాచార్యులు నాడీజ్ఞానమునందసమానులు. గోసంరక్షణము వీరి ముఖ్యదీక్షగా నుండినది. ఈ సోదరులకు సంతతి లేకపోవుటచేత పెద్దవారగు కృష్ణమాచార్యులు, తాడిపత్రి తాలూకా జూటూరి యగ్రహారమున నుత్కలమువారింటినుండి, తమ పేరిటి బాలకుని దత్తునకుఁ దెచ్చుకొనిరి. దత్తపుత్రు లగు రెండవ కృష్ణమాచార్యులు చక్కనివిద్యాబుద్ధులఁ గఱచి, యుక్తవయసున సువివాహితులైరి. వీరికి రామకృష్ణమాచార్యులు, గోపాలాచార్యులు, శేషాచార్యులు, వేంకటకృష్ణమాచార్యులు నను నలుగురుకుమారులును, నలువురు కూఁతుండ్రును గలిగిరి. ధర్మవరమునఁ గుమారులచదువునకుఁ దగిన యానుకూల్యము లేనందున, స్వకుటుంబముతో వీరు బళ్ళారికిఁబోయిరి. అచ్చట పురాణకాలక్షేపము చేయుచు, గొప్పగొప్పవారి యాశ్రయము సంపాదించి, తమ పుత్త్రులను చక్కని విద్యలందు సుశిక్షితులుగా నొనర్చిరి. వీరి నలువుర పుత్త్రులలోఁ బ్రథములగు రామకృష్ణమాచార్యులే పెక్కునాటకములను రచించి, యాంధ్రప్రపంచ

౧౨ వ పటము.

కీర్తిశేషు లయిన ధర్మవరము రామకృష్ణమాచార్యులు



మున "ఆంధ్రనాటకపితామహు" లని వినుతి గాంచి, 1912 వ సంవత్సరము నవంబరు నెల ౩౦ వ తేదిని పరమపదించిన, ధర్మవరము రామకృష్ణమాచార్యులవారు.

3 దుద్దాల నారాయణశాస్త్రిలుగారు—వీరు వైదికసార్వ్ఞ బ్రాహ్మణులు. ఇప్పటికి 40 సంవత్సరముల క్రిత మిచ్చట సంస్కృతపండితులుగా నుండి రని తెలియుచున్నది.

౪ పంచకావ్యము రామానార్యులుగారు — వీరు మాధ్వవైదిక బ్రాహ్మణులు. యుక్తవయస్సున వీరి కంధత్వము ప్రాప్తించెను. సంస్కృతమునందుఁ బంచకావ్యములను ముఖస్థము చేసి, ప్రతిఫలాపేక్ష లేక బ్రాహ్మణబ్రహ్మ నారుల కా విద్య నేర్పుచుండిరి. 1916 వ సంవత్సరమున వీరు కాలధర్మము నొందిరి. చనిపోవునప్పటికి వీరివయస్సు 70 సం॥గను లుండవచ్చును.

౫ గోపాళము (బండి పిరాఁద) చిన్నప్పగారు—వీరు దేవాంగులు: వృత్తి నేఁత. ఏఁబది సంవత్సరముల యీడున వీరు హఠయోగమును ధరించి కూరుచున్న చోటినుండి లేవక, యుప్పరి యెండ్ల కాలము విడువని యోగ కత్తో ... సాధించిరని తెలియుచున్నది. శా॥ శ ౧౮౧౮(1896-97) వ, దుర్ముఖి నామ సం॥ర మార్గశిర బహుళ 30 భానువారమున పగలు ౧౨ గంటలవేళ వీరు దేహధర్మము నొందిరి. వీరి సమాధియొద్ద ప్రతివర్షము నారాధన (పెదలకు) జరగును.

౬ నద్దిపి హనుమంతప్పనాయఁడుగారు — వీరు మొట్టమొదట నౌకరీ నారక్షకభటోద్యోగమునఁ బ్రవేశించి, యనంతరము ప్రధానరక్షకు లై, రాజకీయభాష యగు నాంగ్లమునందు స్వల్పపరిచితియైన లేకుండినను, తమ తెలివి తేటలచేతను, నిరుపమాన ధైర్యసాహసములవలనను, గుంటూరు-నర్సారావు పేట- మచిలీపట్టణము మున్నగు ప్రదేశములయందు పోలీసు ఇన్స్పెక్టరు యుద్యోగమును గూడ, సంస్తవనీయముగ నిర్వర్తించిరి. వీరిని గూర్చి పోలీసు ఇన్స్పెక్టరు జనరలుగా రిట్లు నుడివియున్నారు. The Acting Inspector Hanumanthappa Naidu did excellent work and showed unusual detective ability and praiseworthy energy "Guy Lane" 11-2-1902. తాత్కాలిక రక్షకవిమర్శకుఁడగు హనుమంతప్పనాయఁడు రహస్యాపరాధశోధనమునం దసాధారణ

పాత్రికులు చూపి చెప్పిన యూరప్యుద్ధకార్యము, ప్లానింగు, మైనది "ఫైలేజ ౧౧-౭-౧౯౦౭" బహుమాన ... ముగ ... యిట్టి సౌభాగ్యశాలియగు రెంకను చాలఁ గలవు.

౧౩ వ చిత్రము.

మక్కిన... నాయఁడుగారు



నాయఁడుగారి సౌభాగ్యధర్మమును గూర్చియు, గుంటూరు ప్రాంతములయందు వీరు చూపిన కార్యకౌశలమును గుఱించియు, గుంటూరు నగర వాసులగు బాబు పి. నావర్ హాంజీ గారు, వారి వైజయంతీ గ్రంథమునఁ బద్యరూపమున, విపులముగ వర్ణించి యున్నారు.